జాతీయ తెలుగు దినపత్రిక

RNI - TGTEL/25/A0348

# సందేశ టైమ్స్

నిజం దాగదు – వార్త ఆగదు

తెలుగు పత్రికా రంగంలో నూతనంగా అడుగుపెట్టి విశేష ప్రజాదరణతో ముందుకు సాగుతున్న మన 'సందేశం టైమ్స్' తెలుగు దిన పత్రికలో పని చేయుటకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్స్ కావలెను. అలానే మండల స్థాయి రిపోర్టర్స్ కావలెను.కొత్త వారికి అవకాశం కలదు

ఎడిటర్ : 90520 45435

PUBLISHED: TG & AP | సంపుటి : 1 | సంచిక: 119 | సోమవారం 22 సెప్టెంబరు - 2025 | పేజీలు : 8 | వెల 2 /-

Published from :Adilabad, Bhadradri Kothagudem, Hanumakonda, Hyderabad, Jagtial, Jangaon, Jayashankar Bhupalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahbubnagar, Mancherial, Medak, Medchal-Malkajgiri, Mulugu, Nagarkurnool, Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Ranga Reddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, and Yadadri Bhuvanagiri.

# కొత్త చరిత్ర మొదలవుతుంది: ప్రధాని మోదీ

- దేశవ్యాప్తంగా 'జీఎస్టీ ఉత్సవ్' ప్రారంభం కానున్నట్టు ప్రధాని మోదీ ప్రకటన
- నవరాత్రుల తొలి రోజైన సోమవారం నుంచి కొత్త రేట్లు అమలు
- భారీగా తగ్గనున్న నిత్యావసరాలు, ఇతర వస్తువుల ధరలు
- దీనిని ప్రజల కోసం 'పొదుపు పండగ'గా అభివర్ణించిన ప్రధాని
- అమల్లోకి రానున్న 5%, 18% రెండు శ్లాబుల కొత్త జీఎస్టీ విధానం
- పేదలు, మధ్యతరగతి వర్గాలకు రెట్టింపు ప్రయోజనమని వెల్లడి




(సందేశం టైమ్స్): దేశ ప్రజలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీపికబురు అందించారు. నవరాత్రుల తొలి రోజైన సోమవారం (సెప్టెంబర్ 22) నుంచి దేశవ్యాప్తంగా 'జీఎస్టీ ఉత్సవ్' ప్రారంభం కానుందని ప్రకటించారు. కొత్తగా అమలవుతున్న జీఎస్టీ సంస్కరణల వల్ల వస్తువుల ధరలు గణనీయంగా తగ్గుతాయని, ఇది ప్రజలకు ఒక 'పొదుపు పండగ' అవుతుందని ఆయన అభివర్ణించారు. దేశ చరిత్రలో నూతన అధ్యాయానికి ఇదే నాంది అని స్పష్టం చేశారు. ఆదివారం సాయంత్రం జాతిని ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు.కొత్త జీఎస్టీ రేట్లు అమల్లోకి రావడం వల్ల ప్రజలు తమకు ఇష్టమైన వస్తువులను తక్కువ ధరలకే సులభంగా కొనుగోలు చేయవచ్చని ప్రధాని తెలిపారు. "ఇది ప్రతి భారతీయుడికి ఒక జీఎస్టీ పొదుపు పండగలాంటిది," అని ఆయన అన్నారు. జీఎస్టీ రేట్ల తగ్గింపు నిర్ణయం వల్ల ముఖ్యంగా పేదలు, నూతన మధ్యతరగతి వర్గాలకు రెట్టింపు ప్రయోజనం కలుగుతుందని మోదీ పేర్కొన్నారు. ఈ సంస్కరణలు సామాన్యులు, రైతులు, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈలు), మధ్యతరగతి కుటుంబాలు, మహిళలు, యువతకు ప్రత్యక్షంగా మేలు చేస్తాయని ఆయన వివరించారు.'జీఎస్టీ 2.0'గా పిలుస్తున్న ఈ కొత్త విధానంలో పన్నుల నిర్మాణాన్ని సరళీకరించారు. దీని ప్రకారం 5 శాతం, 18 శాతం చొప్పున రెండు శ్లాబులు మాత్రమే ఉంటాయి. కేవలం అత్యంత విలాసవంతమైన, హానికరమైన వస్తువులపై మాత్రమే అదనంగా 40 శాతం పన్ను విధిస్తారు. సెప్టెంబర్ 4న ప్రభుత్వం ప్రకటించిన ఈ రేట్ల తగ్గింపు, 2017 జులైలో జీఎస్టీని ప్రవేశపెట్టిన తర్వాత జరిగిన అతిపెద్ద పరోక్ష పన్నుల సంస్కరణగా నిలుస్తోంది.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంపూర్ణ ఏకాభిప్రాయంతో 56వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో ఈ సంస్కరణలకు ఆమోదముద్ర పడింది. ఈ నిర్ణయం కేంద్ర, రాష్ట్రాల మధ్య ఉన్న సహకార స్ఫూర్తికి నిదర్శనమని ప్రధాని మోదీ నొక్కిచెప్పారు. కొత్త పన్నుల విధానం వల్ల వస్తువులు చౌకగా మారడంతో పాటు పరిశ్రమలకు ప్రోత్సాహం లభిస్తుందని, అంతిమంగా భారత ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.



## తొమ్మిది రూపాల బతుకమ్మల పేర్లు

- ఎంగిలిపూల బతుకమ్మ
- అటుకుల బతుకమ్మ
- ముద్దపప్పు బతుకమ్మ
- నాన బియ్యం బతుకమ్మ
- అట్ల బతుకమ్మ
- అలిగిన బతుకమ్మ
- వేపకాయల బతుకమ్మ
- వెన్నముద్దల బతుకమ్మ
- సద్దుల బతుకమ్మ (చివరిరోజు).

## కవిత బాటలోనే లాలు ప్రసాద్ యాదవ్ కుమార్తె?




## ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంపును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

సూర్యాపేట, సెప్టెంబర్ 21 (సందేశం టైమ్స్): ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంపును తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకిస్తోందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. కృష్ణా నది జలాల పంపకంలో తెలంగాణకు న్యాయం జరిగేంత వరకు పోరాటం కొనసాగుతుందన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం జాన్ పహాడ్ గ్రామంలో నిర్మాణంలో ఉన్న జవహర్ జాన్ పహాడ్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పనుల పురోగతిని మంత్రి పరిశీలించారు.

మిగతా 2లో...



## ఏ భాషనూ బలవంతంగా రుద్దడం లేదు: కేంద్ర విద్యాశాఖ మంత్రి




సెప్టెంబర్ 21 (సందేశం టైమ్స్): ఏ రాష్ట్రంపైనా భాషను బలవంతంగా రుద్దడం లేదని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అన్నారు. త్రిభాషా విధానాన్ని వ్యతిరేకిస్తున్న తమిళనాడు ప్రభుత్వంపై ఆయన విమర్శలు గుప్పించారు. తమిళనాడు పాఠశాలలో తమిళం, ఇంగ్లీష్, తెలుగు, ఉర్దూ, మలయాళం, కన్నడ వంటి అనేక భాషలు బోధిస్తున్నారన్నారు. అనేక భాషలు బోధిస్తున్నప్పుడు మూడో భాషతో ఇబ్బంది ఏంటని ప్రశ్నించారు. ఇది తమిళనాడు ప్రభుత్వ రాజకీయ నిర్ణయమన్నారు.

## నా జీవితం ముగియబోతోంది...

# మాజీ డీఎస్పీ నళిని సంచలన లేఖ

- మాజీ డీఎస్పీ నళిని సంచలన ఫేస్‌బుక్ పోస్ట్
- 'మరణ వాంగ్మూలం' పేరుతో బహిరంగ లేఖ విడుదల
- తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నానంటూ ఆవేదన
- సీఎంకు పెట్టిన దరఖాస్తును పట్టించుకోలేదని ఆరోపణ
- తన మరణాన్ని రాజకీయాలకు వాడుకోవద్దని విజ్ఞప్తి
- ప్రధాని మోదీ సాయం చేయాలని చివరి కోరిక



(సందేశం టైమ్స్): తెలంగాణ ఉద్యమం కోసం తన డీఎస్పీ పదవికి రాజీనామా చేసి వార్తల్లో నిలిచిన నళిని, తాజాగా మరోసారి తీవ్ర చర్చనీయాంశమయ్యారు. 'ఇదే నా మరణ వాంగ్మూలం' అంటూ సోషల్ మీడియాలో ఆమె పెట్టిన ఓ బహిరంగ లేఖ ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపుతోంది. తన అనారోగ్యం, రాజకీయ నిర్లక్ష్యం, చివరి కోరికలను వివరిస్తూ ఆమె ఈ లేఖను పోస్ట్ చేశారు.గత కొంతకాలంగా రుమటాయిడ్ ఆర్థరైటిస్‌తో తీవ్రంగా బాధపడుతున్నానని, తన జీవితం ముగింపు దశకు చేరుకుందని నళిని ఆ లేఖలో ఆవేదన వ్యక్తం చేశారు. సహాయం కోసం ముఖ్యమంత్రికి పెట్టుకున్న దరఖాస్తు బుట్టదాఖలైందని వాపోయారు. ఇప్పటివరకు ఏ రాజకీయ నాయకుడూ తనను గౌరవించలేదని, తాను చనిపోయాక తన పేరును ఎవరూ రాజకీయ లబ్ధి కోసం వాడుకోవద్దని ఆమె ఆ లేఖలో స్పష్టంగా కోరారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలవలేకపోయాననే ఆవేదనను ఆమె పంచుకున్నారు. తన మరణం తర్వాతైనా, తన లక్ష్య సాధన కోసం ప్రధాని ఏదైనా చేయాలని విజ్ఞప్తి చేశారు. తాను స్థాపించిన 'వేదామృతం ట్రస్టు'కు సహాయం అందించాలని కోరారు. వచ్చే జన్మలో మోక్షం కోసం ప్రయత్నిస్తానంటూ భావోద్వేగంగా పేర్కొన్నారు.2010లో భువనగిరి డీఎస్పీగా పనిచేస్తున్న సమయంలో, తెలంగాణ ఉద్యమానికి తన మద్దతు తెలుపుతూ నళిని తన పదవికి రాజీనామా చేయడం అప్పట్లో పెద్ద సంచలనం సృష్టించింది. ప్రత్యేక రాష్ట్రం కోసం ఉన్నతమైన పోలీసు పదవిని సైతం త్యాగం చేసిన ఆమె, రాష్ట్రం ఏర్పడిన తర్వాత తనకు సరైన గుర్తింపు దక్కలేదని గతంలో పలుమార్లు ఆవేదన వ్యక్తం చేశారు.

మిగతా 2లో...

## సీఎం రేవంత్ బరితెగించి మాట్లాడుతున్నారు..

### హరీష్ రావు సంచలన వ్యాఖ్యలు..




హైదరాబాద్, సెప్టెంబర్ 21 (సందేశం టైమ్స్): సికింద్రాబాద్ కస్తూర్బానగర్‌లో వరద ముంపునకు గురైన 1,500 కుటుంబాలకు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో నిత్యావసర సరకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి హరీష్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్నప్పటికీ నాలాలు క్లీన్ చేయటం లేదని విమర్శించారు. నగరంలో 7, 8 మంది నాలాల్లో కొట్టుకుపోయి చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వారు చనిపోవడానికి కారణం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమే అని ఆరోపించారు.

మిగతా 2లో...

## కాకతీయ నృత్య నాటకోత్సవాల్లో పాల్గొన్న మంత్రులు



# కేసుల పరిశోధనలో ప్రతిభ అధికారులకు రివార్డులు





కోదాడ టౌన్, సెప్ 21 (సందేశం టైమ్స్):కేసుల నిర్వహణను వేగంగా పూర్తి చేసి, నేరస్తులకు శిక్షలు విధింపజేయడంలో ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులను సత్కరించారు.కోదాడ పట్టణ ఇన్స్పెక్టర్ శివశంకర్, నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్, చిలుకూరు ఎస్ఐ సురేష్ రెడ్డిలకు రికార్డులు అందజేశారు. ప్రత్యేకంగా నేరేడుచర్ల పోక్సో కేసులో నిందితుడికి 20 సంవత్సరాల శిక్ష పడేలా సమర్థవంతమైన దర్యాప్తు నిర్వహించిన ఎస్ఐ రవీందర్, కోర్టు లైజన్ ఆఫీసర్ హెడ్ కానిస్టేబుల్ శ్రీకాంత్, కానిస్టేబుళ్లు నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లులకు రివార్డులు ప్రదానం చేశారు.అధికారుల కృషిని ప్రశంసిస్తూ ఉన్నతాధికారులు పోలీసు శాఖ ప్రతిష్టను నిలబెట్టడంలో వీరి పాత్ర ముఖ్యమని అభినందించారు.





## ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంపును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన, గత పాలకుల నిర్లక్ష్యం వల్ల కృష్ణా జలాల్లో 811 టీఎంసీలలో ఆంధ్రప్రదేశ్‌కు 512 టీఎంసీలు, తెలంగాణకు కేవలం 299 టీఎంసీలు వ్రాతపూర్వకంగా కేటాయించబడిన విషయాన్ని గుర్తుచేశారు. తాము అధికారంలోకి వచ్చిన తరువాత పరివాహక ప్రాంతం, ఆయకట్టు, జనాభా ఆధారంగా పునర్విభజన కోరామని, తెలంగాణకు కనీసం 70 శాతం జలాలు రావాలని వాదిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే ట్రైబ్యునల్ ముందు వాదనలు వినిపించామని, మళ్లీ ఢిల్లీలో వాదనలు వినిపించేందుకు వెళ్తున్నామని తెలిపారు.ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టను తుమ్మడిహట్టిలో నిర్మించేందుకు సంకల్పబద్ధంగా ఉన్నామని, త్వరలో కార్యాచరణ ప్రారంభమవుతుందని మంత్రి వెల్లడించారు. మరోవైపు కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో నిర్మించిన మూడు బ్యారేజీలు మూడేళ్లకే కూలిపోయాయని, నిపుణుల నివేదికల ప్రకారం పునరుద్ధరణ పనులు చేపట్టనున్నామని చెప్పారు.కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల అభివృద్ధి పట్ల తనకు ఎల్లప్పుడూ కట్టుబాటు ఉంటుందని మంత్రి తెలిపారు. ప్రతిరోజూ ఒక గంట సమీక్ష నిర్వహించేలా తన దినచర్య ఉంటుందని చెప్పారు.జాన్ పహాడ్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పనులను యుద్ధ ప్రాతిపదికన, నాణ్యతకు ప్రాధాన్యతనిస్తూ పూర్తి చేయాలని మంత్రి కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. 302 కోట్ల రూపాయలతో నిర్మాణంలో ఉన్న ఈ ప్రాజెక్ట్ ద్వారా 10,000 ఎకరాలకు సాగునీరు అందనుంది. అలింగాపురం, రాఘవపురం, బొత్తలపాలెం, కోమటికుంట, మీగడంపాడు తండా, చెరువు తండా, హనుమాయగూడెం, పాలకీడు, సజ్జాపురం, నాగిరెడ్డిగూడెం గ్రామాలకు లాభం చేకూరనుంది.రైతులకు న్యాయం జరిగేలా భూ సేకరణను త్వరితగతిన పూర్తి చేయాలని ఆర్డీవోను మంత్రి ఆదేశించారు. ఈ ప్రాజెక్ట్‌ను డిసెంబర్‌లోపు పూర్తి చేసి, రైతులకు పుష్కలంగా నీరు అందేలా చర్యలు చేపట్టాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఇఎన్‌సీ రమేష్ బాబు, జిల్లా ఎస్పీ నరసింహ, ఆర్డీవో శ్రీనివాసులు, ఇరిగేషన్ ఎస్ఈ నాగభూషణం, డిఈ సత్యనారాయణ, హరికిషోర్, ఏఈ సతీష్, కాంట్రాక్టర్ శ్రీనివాస్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఎస్సై ని సన్మానించిన కాంగ్రెస్ యూత్ నాయకుడు సురేష్




సందేశం టైమ్స్:సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి సెప్టెంబర్ 21: మండల కేంద్రమైన కౌడిపల్లి పోలీస్ స్టేషన్ కు బదిలీపై వచ్చిన నూతన ఎస్సై మురళిని వెంకట్రావుపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు మన్నె సురేష్ శాలువాతో ఘనంగా సన్మానించారు. అనునిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల సమస్యలపై పోరాడాలని ప్రజలకు ఇబ్బందులు లేకుండా కేసులు పరిష్కరించాలని కోరారు. మెదక్ నుంచి కౌడిపల్లి పోలీస్ స్టేషన్కు బదిలీపై వచ్చిన ఎస్ఐ మురళిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, తునికి ఆలయ మాజీ డైరెక్టర్ దొంతుల దుర్గయ్య, ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్ దొంతుల రాజు ఘనంగా శాలువాతో సన్మానించి సత్కరించారు.

## సీఎం రేవంత్ బరితెగించి మాట్లాడుతున్నారు..

ప్రభుత్వం విఫలమైంది.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. వరద ముంపు బాధితులను రేవంత్ రెడ్డి పట్టించుకోలేదని మండిపడ్డారు. తలసాని తనవంతు సహాయంగా బస్తీ వాసులను ఆదుకుంటున్నారని తెలిపారు. నగరంలో రోడ్లు గుంతలమయం అయ్యాయి. గుంతలు పూడ్చే తెలివి లేదుగాని ఫోర్త్ సిటీ గురించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ముందు సిటీలో నాలాలు, రోడ్లు బాగు చేయాలంటూ హితవు పలికారు. ఫోర్త్ సిటీ కాంట్రాక్టర్ల కోసం ఆరాటం ఎందుకని ఆయన ప్రశ్నించారు.


## కవిత బాటలోనే లాలు ప్రసాద్ యాదవ్ కుమార్తె?


బీహార్ మాజీ సీఎం, ఆర్జేడీ చీఫ్ లాలు ప్రసాద్ యాదవ్ కుమార్తె రోహిణి ఆచార్య కూడా కవిత బాటలోనే నడవనున్నట్లు తెలుస్తోంది. %=జీణ%కి రోహిణి గుడ్ బై చెప్పనున్నట్లు ప్రచారం జరుగుతోంది. రోహిణి ఇటీవల %వాబీ%లో తన సోదరుడు తేజస్వీ యాదవ్ సన్నిహితుడు సంజయ్ యాదవ్‌ను లక్ష్యంగా విమర్శలు గుప్పించింది. %వాబీ%లో ఆర్జేడీ అగ్ర నాయకులతో సహా మొత్తం 58 మంది రాజకీయ ప్రముఖులను రోహిణి అన్‌ఫాలో చేసింది. వీరిలో ఆమె తండ్రి, సోదరుడి తేజస్వీ కూడా ఉండటం గమనార్హం.

## కాకతీయ నృత్య నాటకోత్సవాల్లో పాల్గొన్న మంత్రులు

హనుమకొండ కాళోజి కళాక్షేత్రంలో తెలంగాణ సంగీత నాటక అకాడమీ ఆధ్వర్యంలో కాకతీయ నృత్య నాటకోత్సవాల కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి, మంత్రులు జూపల్లి, సీతక్క, సురేఖ, %వీూ% కడియం కావ్య, ఎమ్మెల్సీ బండా ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ సంగీత నాటక అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ జీవిత చరిత్ర నృత్య రూపం వీక్షించారు. ఈ సందర్భంగా నృత్య రూపకం ప్రదర్శించిన కళాకారులను మంత్రులు సత్కరించారు.

## పేరుకే క్రీడా ప్రాంగణాలు - యువత భవిష్యత్తు ప్రశ్నార్థకమే




సందేశం టైమ్స్ సూర్యాపేట ప్రతినిధి: సూర్యాపేట: తెలంగాణలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాలు పేరుకే క్రీడా ప్రాంగణాలుగా మారిపోయాయి. చాలా చోట్ల బోర్డులు మాత్రమే కనిపిస్తున్నాయి గానీ, లోపల క్రీడా మైదానం లేదా క్రీడాసామగ్రి ఏమీ లేవు. రాష్ట్ర ప్రభుత్వం యువతను క్రీడల వైపు ప్రోత్సహించాలని ఉద్దేశించినా, ఆచరణలో మాత్రం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు.మహాత్మా గాంధీ కలలుగన్న స్వరాజ్యం గ్రామాల బలంతోనే సాధ్యమని నమ్మారు. కానీ నేడు గ్రామాల యువత క్రీడలలో పాల్గొనే అవకాశాలు లేకపోవడంతో చెడు వ్యసనాల బారిన పడుతున్నారు. గంజాయి, మద్యం, డ్రగ్స్ వంటి వలలో చిక్కుకొని వారి జీవితాలు 30%-%40 సంవత్సరాలకే ముగుస్తున్న ఉదాహరణలు ఎన్నో కనిపిస్తున్నాయి.

క్రీడలు లేకపోవడం వల్ల గ్రామాల్లో కలిగే నష్టాలు

1. ఆరోగ్య సమస్యలు - వ్యాయామం లేకపోవడంతో ఊబకాయం, మధుమేహం, రక్తపోటు వంటి వ్యాధులు చిన్న వయస్సులోనే వస్తున్నాయి.
2. వ్యసనాల బానిసత్వం %-% ఆటల ద్వారా దృష్టి మరలించకపోవడం వల్ల గంజాయి, డ్రగ్స్, మద్యం వంటి అలవాట్లు పెరుగుతున్నాయి.
3. సామాజిక సమస్యలు - క్రీడాస్ఫూర్తి లేకపోవడంతో యువతలో క్రమశిక్షణ, సమన్వయం తగ్గిపోతోంది.
4. జాతీయ స్థాయి అవకాశాల కోత - గ్రామాల నుంచే దేశానికి మంచి ఆటగాళ్లు వస్తారు. కానీ మౌలిక వసతుల లోపం వల్ల ప్రతిభ వృధా అవుతోంది.

ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలు

ప్రతి క్రీడా ప్రాంగణంలో ఫుట్‌బాల్, క్రికెట్, వాలీబాల్, అథ్లెటిక్స్ మైదానాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి.జిమ్ పరికరాలు, క్రీడాసామగ్రి ప్రతి మండల కేంద్రంలో అందుబాటులో ఉండేలా చూడాలి.ప్రొఫెషనల్ కోచ్‌లు నియమించి, గ్రామాల యువతకు శిక్షణ ఇవ్వాలి.పాఠశాలల స్థాయిలోనే క్రీడలపై ప్రత్యేక పాఠ్యాంశాలు ప్రవేశపెట్టాలి.స్పోర్ట్స్‌లో ప్రతిభ కనబరిచే విద్యార్థులకు ప్రత్యేక స్కాలర్‌షిప్‌లు, రిజర్వేషన్లు కల్పించాలి.

ముగింపు

గ్రామాల్లో క్రీడల ప్రోత్సాహం లేకపోవడం యువత ఆరోగ్యం, భవిష్యత్తు, సమాజ భద్రతపై తీవ్ర ప్రభావం చూపుతోంది. క్రీడా ప్రాంగణాలు కేవలం బోర్డులకే పరిమితం కాకుండా, వాటిని నిజమైన క్రీడా కేంద్రాలుగా మార్చి తెలంగాణకు కొత్త తరహా ఆటగాళ్లను అందించడం ప్రభుత్వానికి అత్యవసరం.

## న్యూ బోధి స్కూల్లో ఘనంగా బతుకమ్మ సంబరాలు....




సందేశం టైమ్స్ సంగారెడ్డి టౌన్ ప్రతినిధి (సెప్టెంబర్ 20): సంగారెడ్డి జిల్లా సంగారెడ్డి పట్టణ కేంద్రంలోని న్యూ బోధి స్కూల్ నందు శనివారం నాడు విద్యార్థులు బతుకమ్మ పండుగను ముందుగానే ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు బతుకమ్మలను తయారుచేసి స్కూల్ ఆవరణంలోని ఆడుతూ మరియు పాటలతో విద్యార్థులు కోలాటం వేస్తూ సంతోషించారు ఈ కార్యక్రమంలో న్యూ బోధి స్కూల్ యాజమాన్యం లింగం కారస్పాండెంట్ రవికుమార్, వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీచర్స్, అనిత, అంజలి, ప్రసన్న, ప్రీతిక ,శ్వేత ,నందిని, శ్రీలక్ష్మి విద్యార్థులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## ప్రైవేట్ వాహనాల పెంచిన పోటీపై సంఘం ఆందోళన
## ఆర్టీవోని కలిసిన బస్సు ఓనర్లు




సందేశం టైమ్స్, సంగారెడ్డిజిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 21: తెలంగాణ టూర్స్ అండ్ ట్రావెల్స్ బస్సు ఓనర్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశం ముఖ్య ఉద్దేశంగా ఇతర రాష్ట్రాల వాహనాలు మరియు స్కూల్ బస్సులు అనుమతులు లేకుండానే ప్రైవేట్ సేవలందించడం వల్ల స్థానిక బస్సు యజమానులకు జరుగుతున్న నష్టాన్ని చర్చించారు.మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి వచ్చిన ఓన్ ప్లేట్ల టెంపోలు, ట్రావెల్స్ వాహనాలు, తుఫాన్ వాహనాలు తెలంగాణ రాష్ట్రంలో అక్రమంగా బుకింగ్‌లు తీసుకోవడం, అలాగే స్కూల్ బస్సులు ప్రైవేట్ ఫంక్షన్లకు ఉపయోగించబడటం పై సభ్యులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయాలను రాష్ట్ర కమిటీ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, నరసింహారెడ్డి, రాములు, సోమయ్య, అశ్విన్ రెడ్డి స్థానిక సభ్యులతో కలిసి సంగారెడ్డి ఆర్టీవో శ్రీ రమణ గారికి వినతిపత్రం ద్వారా తెలియజేశారు.

## ఘనంగా అరునోదయ జన్మదిన వేడుకలు





సందేశం టైమ్స్:సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి సెప్టెంబర్ 21: సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండలం మర్వెల్లి గ్రామంలో సందేశం టైమ్స్ జాతీయ దినపత్రిక సంగారెడ్డి జిల్ల ప్రతినిధి లక్ష్మిసంగమేశ్వర్ దంపతుల ఏకైక కుమారుడు తమ్మలి అరునోదయ 11వ వసంతాలను పూర్తిచేసనుకుని 12వ వసంతంలో అడుగుపెట్టిన సందర్భంగా ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు సోను,నాగచైతన్య ,శివహరి,సాయి,ఆకాష్ పాల్గొని అరునోదయకు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. చిన్నారుల సందడితో కార్యక్రమ ప్రాంగణం కోలాహలంగా మారింది.

## పుల్కల్ పశువైద్యశాలలో సిబ్బంది నియామకం



సందేశం టైమ్స్, పుల్కల్ మండల్ ప్రతినిధి, సెప్టెంబర్ 21, సంగారెడ్డి జిల్లా:పుల్కల్ మండల కేంద్రంలోని ప్రాథమిక పశువైద్యశాలలో గత కొన్ని రోజులుగా సిబ్బంది లోపం కారణంగా పశువైద్య సేవలపై కొద్దిమేర ప్రభావం పడింది. ఈ విషయం తాత్కాలిక ఇన్‌చార్జిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న గొంగ్లూరు పశువైద్యాధికారి డా. శివకుమార్ గౌడ్ వెల్లడించారు.ప్రస్తుత పశువైద్యాధికారి డా. పి. కీర్తి క్రమబద్ధమైన శిక్షణలో భాగంగా అక్టోబర్ 1 వరకు డ్యూటీ నుండి దూరంగా ఉన్నారు. అలాగే, సిబ్బందిలోని కొన్ని మంది పదోన్నతి, బదిలీల కారణంగా సేవల లోటు ఏర్పడిందని ఆయన పేర్కొన్నారు.ఈ విషయాన్ని జిల్లా పశు సంవర్ధక మరియు పశువైద్యాధికారి డా. వసంత కుమారి దృష్టికి తీసుకెళ్లగా, ఆమె వెంటనే స్పందించి కె. రాజు అనే లైవ్ స్టాక్ అసిస్టెంట్‌ను డిప్యూటేషన్‌పై పుల్కల్‌కు నియమించారు. ఆయన సోమవారం, సెప్టెంబర్ 22 నుండి విధులు చేపట్టి పూర్తి స్థాయి పశువైద్య సేవలు అందుబాటులోకి తీసుకురానున్నారు.

## దసరా, బతుకమ్మ పండుగల సందర్భంలో
## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### బీడీల్ భానూర్ సీఐ విజయ్ కృష్ణ సూచన



సందేశం టైమ్స్ :సంగారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 21: దసరా మరియు బతుకమ్మ పండుగల సందర్భంగా సొంతూళ్లకు వెళ్లే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ (బీడీల్ భానూర్ పీస్) శ్రీ విజయ్ కృష్ణ తెలిపారు. పండుగలు అనేవి ఆనందోత్సాహాలతో పాటు జాగ్రత్తలు అవసరమైన సమయమని ఆయన పేర్కొన్నారు.ప్రజలు మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, ఇది ప్రమాదకరమైనదని హెచ్చరించారు. అలాగే పండుగ సందర్భంగా ఖాళీగా ఉండే ఇళ్లలో విలువైన వస్తువులు పెట్టకుండా, అవసరమైన భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇళ్లను పర్యవేక్షించే బాధ్యతను నమ్మదగిన పొరుగువారికి అప్పగించటం మంచిదని అన్నారు.అత్యవసర పరిస్థితులలో ప్రజలు వెంటనే 100 నంబర్ లేదా పోలీసు ప్రత్యేక హెల్ప్‌లైన్ 8712661840 నంబర్‌కు కాల్ చేయాలని సూచించారు. ప్రజల సహకారంతోనే సమాజం సురక్షితంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

## వెలిదండలో కబడ్డీ పోటీలు:
## ప్రారంభోత్సవానికి మంత్రి ఆహ్వానం



సందేశం టైమ్స్ సూర్యాపేట ప్రతినిధి సెప్టెంబర్ 21 : సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం వెలిదండ గ్రామంలో దసరా పండుగ సందర్భంగా గ్రామంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 24 నుంచి 30 వరకు రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్నారు. ఈ పోటీల ప్రారంభోత్సవానికి నీటిపారుదల %�డ% పౌరసరఫరాల మంత్రివర్యులు శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి ని ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొని మంత్రివర్యులకు ఆహ్వాన పత్రం అందజేశారు. గ్రామీణ క్రీడలకు ఊతమిచ్చే ఈ పోటీల్లో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రతిభావంతులైన ఆటగాళ్లు పాల్గొననున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## పవర్ డిప్లొమా ఇంజినీర్ అసోసియేషన్
## నూతన కార్యవర్గానికి ఘనంగా సన్మానం



సందేశం టైమ్స్ : నారాయణఖేడ్ ప్రతినిధి21సెప్టెంబర్: సంగారెడ్డి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నుకోబడిన తెలంగాణ పవర్ డిప్లొమా ఇంజనీర్ అసోసియేషన్ సంగారెడ్డి జిల్లా కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు.సంగారెడ్డి పట్టణంలోని వైఎస్సార్ భవన్ లోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో, అసోసియేషన్ నూతన అధ్యక్షుడు ప్రకాశ్ జాదవ్, ప్రధాన కార్యదర్శి సిద్ధి రాజ్, కోశాధికారి రాజేశ్వర స్వామి, అసోసియేట్ కార్యదర్శులు మధుసూదన్ రెడ్డి, అశోక్ కుమార్ లకు శాలువాలు కప్పి, సన్మాన పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు చిద్రప్ప ప్రభు గౌడ్ మాట్లాడుతూ: "విద్యుత్ శాఖ ఉద్యోగులు ప్రజలకు రాత్రింబవళ్ళూ నిరంతరం సేవలందిస్తున్నారు. విద్యుత్ లేకపోతే గాలి, నీరు కూడా అందుబాటులోకి రావు. ప్రతి రంగంలో విద్యుత్ అవసరం ఉంది. అలాంటి కీలక శాఖలో పనిచేస్తున్న ఈ నూతన నాయకత్వాన్ని అభినందిస్తున్నాం," అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోకుల్ కృష్ణ, ముఖ్య సలహాదారుడు బసవరాజ్ అడ్వకేట్, జిల్లా అధ్యక్షుడు పట్లోళ్ల మల్లికార్జున్ పాటిల్, ప్రధాన కార్యదర్శి రాజేశ్వర స్వామి, ముఖ్య సలహాదారులు చంద్రయ్య స్వామి, కార్యదర్శులు సుధాకర్ గౌడ్, శ్రీనివాస్, గౌలీశ్వర్, మెఫీ జగదీశ్వర్, ఆంజనేయులు, చంద్రశేఖర్, మహిళా నాయకురాలు మంగ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చార్ల మాణయ్య ఐదవ వర్ధంతి సందర్భంగా
## ఘన నివాళి



సందేశం టైమ్స్ సంగారెడ్డి నియోజకవర్గ ఇన్‌చార్జి21 సెప్టెంబర్: లింగాపూర్ గ్రామంలో జులుం నాయకుడు చార్ల మాణయ్య గారి ఐదవ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి , మాణయ్య గారిని స్మరించుకుంటూ మాట్లాడుతూ "చార్ల మాణయ్య కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు మరువలేనివి. నర్సాపూర్ నియోజకవర్గ రాజకీయాల్లో ఆయన ఒక గొప్ప నాయకుడు. ప్రజలతో బతికిన, ప్రజల కోసం పోరాడిన నాయకుడు ఆయన," అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా గ్రామస్తులు, నేతలు, యువత పెద్ద సంఖ్యలో హాజరై, మాణయ్య గారిని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు:బండారి గంగాధర్ ప్రముఖ బీసీ నాయకుడు, సంఘ సేవకుడు

కొడకంచి సుదర్శన్ గౌడ్ శివంపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు

లక్ష్మీ – లింగాపూర్ గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి

యూత్ కాంగ్రెస్ నాయకులు:


చర్ల సందీప్, చర్ల మణిదీప్, సోహెల్ భాయ్, రవి యాదవ్, సాయి శరన్ గౌడ్, చిరంజీవి బెస్త, చర్ల ఆంజనేయులు, లొంక చందు, శ్రీశైలం తదితరులుపాల్గొన్నారు

## తార కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

సందేశం టైమ్స్ – సంగారెడ్డి నియోజకవర్గ ఇన్‌చార్జి21 సెప్టెంబర్: సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఉన్న తార ప్రభుత్వ కళాశాలలో బతుకమ్మ పండుగను ఉత్సాహభరితంగా నిర్వహించారు. కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విభాగాలు, వృక్షశాస్త్ర విభాగం మరియు ఇతర శాఖల ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించబడ్డాయి.

కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ మాట్లాడుతూ "బతుకమ్మ పండుగ తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకమైన సాంస్కృతిక పండుగ. మహిళల కష్టసుఖాలు, ప్రేమ, స్నేహ బంధాలను ప్రతిబింబించేలా బతుకమ్మ పాటలు ఉంటాయి. ఈ పండుగను కళాశాల స్థాయిలో జరుపుకోవడం గర్వకారణం." అని పేర్కొన్నారు. విద్యార్థినులు కొత్త వస్త్రాలలో పూలతో అలంకరించిన బతుకమ్మలు విద్యార్థినులు నూతన వస్త్రధారణలో, వివిధ రకాల పూలతో బతుకమ్మలను సేద్యం చేసి, సంప్రదాయబద్ధంగా చప్పట్లు కొడుతూ, పాటలతో చక్కటి వేడుకలను నిర్వహించారు. మహిళా అధ్యాపకులు, ఎన్‌ఎస్‌ఎస్ అధికారులు, ఇతర సిబ్బంది ఇందులో పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా బతుకమ్మ

# పశుగ్రాసంగా మినుము పైరు



పంగులూరు,సెప్టెంబర్ 21 (సందేశం టైమ్స్): అధిక వర్షాలు తెగుళ్ల పూత పిందె దశలోని మినుము పశుగ్రాసంగా మారింది. మండలంలోని కొండమూరులో ఖరీఫ్ పంటగా ఇంచుమించు 1250 ఎకరాలలో రైతులు మినుముసాగు చేపట్టారు. ప్రస్తుతం పైరు వివిధ దశలలో ఉన్నాయి. ఈ ఏడాది జూలై మాసాంతంలో సాగుచేసిన మినుము పైరు ఆశాజనకంగా లేదని రైతులు వాపో తున్నారు. విత్తనం వేసిన అనంతరం పైరు మొలకదశకు చేరిననాటి నుంచి చాలినంత వర్షంపడక పైరు ఏపుగా ఎదగని పరిస్థితి నెలకొంది. అడపాదడపా పడిన వర్షపు జల్లు లతో ఆశించినమేర ఎదుగుదలకు నోచుకో లేదు. ప్యైరుపూతదశకు చేరుకుని కొద్దోగొప్పో కాయఏర్పడే సమయానికి కురిసిన అధిక వర్షంతో పైరుకు ఏర్పడిన పూత, పిందే రాలి నేలపాలయింది. ఉన్నకొద్దిపాటి పూత, కాయ పక్వానికి చేరుకుని కాయ గింజపోసుకనే సమయం వరకు పెట్టేఖర్చుకు సరిపడా దిగుబడి వచ్చే పరిస్థితి లేదని భావించిన రైతులు ఉన్నపైరును గొర్రెల మేతగా వచ్చిన కాడకి అమ్ము కుంటున్నారు.

# కుప్పంలో సోలార్ సెన్సార్



కుప్పం సెప్టెంబర్ 21 (సందేశం టైమ్స్): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పంలో ఆధునిక సాంకేతికతను వినియోగించుకోవడానికి ప్రభుత్వ శాఖలు ఎప్పటికప్పుడు ప్రయత్నిస్తున్నాయి. తద్వారా ప్రజలకు మరింత మెరుగైన ప్రయోజనాలు కల్పించడానికి ముందుకొస్తున్నాయి.ప్రత్యేకించి కుప్పం పురపాలక సంఘం, కుప్పం రెస్కో ఇందులో ఒకడుగు ముందుకేశాయి. ప్రత్యేక సోలార్ సెన్సార్ పరికరాన్ని అమర్చడం ద్వారా వీధి విద్యుత్తు బల్బులు వాటికవే ఆన్ అండ్ ఆఫ్ అయ్యే సోలార్ ఫొటో సింథసిస్ టెక్నాలజీని ప్రస్తుతం వినియోగంలోకి తీసుకు వచ్చారు. పురపాలక సంఘం పరిధిలోని కమతమూరులో కుప్పం రెస్కో ద్వారా, కడా పైలెట్ ప్రాజెక్టుగా ప్రారంభించారు.ఆర్టీసీ వైస్ చైర్మన్ పీఎస్.మునిరత్నం, రెస్కో చైర్మన్ వీజీ.ప్రతాప్, రెస్కో ఎండీ సోమశేఖర్, కడా రాజకీయ సలహా మండలి సభ్యుడు రాజ్‌కుమార్ ఈ ఆధునిక సాంకేతికతను ప్రారంభించారు. ఆధునిక టెక్నాలజీలో భాగంగా ప్రతి 24 విద్యుత్తు స్తంభాలకు కలిసి ప్రత్యేకమైన ఒక పరికరాన్ని అమర్చి విద్యుత్తు మీటరుకు అనుసంధానిస్తారు. ఈ సాంకేతికపరమైన అమరిక ద్వారా వీధుల్లోని విద్యుత్తు బల్బులు, సూర్యరశ్మి ఉన్న పగటి వేళల్లో వాటికవే ఆరిపోయి, లేని సమయంలో అంటే చీకటి పడ్డాక వాటికవే వెలుగుతాయి. ఇందువల్ల మున్సిపల్ సిబ్బంది నిర్లక్ష్యంతో పగటిపూట కూడా వీధిలైట్లు వెలుగుతుండే సమస్య తప్పిపోతుంది. తద్వారా విద్యుత్తు వినియోగం అదుపులోకి వచ్చి బిల్లులు తగ్గుతాయి.మున్సిపల్ చైర్మన్ సెల్వరాజ్, టీటీడీ బోర్డు సభ్యుడు వైద్యం శాంతారాం, రెస్కో డైరెక్టర్ తులసీనాథ్, టీడీపీ మున్సిపల్ అధ్యక్షుడు కాణిపాకం వెంకటేశ్, మున్సిపల్ కమిషనర్ వి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# మన్యంలో మూడు కారవాన్ పార్కులు



చింతపల్లి,సెప్టెంబర్ 21 (సందేశం టైమ్స్): : ఆంధ్రకశ్మీర్ లంబసింగిలో కారవాన్ పార్కు అభివృద్ధి చేసేందుకు ఏపీ పర్యాటక అభివృద్ధి సంస్థ(ఏపీటీడీసీ) అధికారులు చర్యలు ప్రారంభించారు. లంబసింగిలో కారవాన్ పార్కు ఏర్పాటు చేసేందుకు ఏపీటీడీసీ సీనియర్ ప్రాజెక్టు కన్సల్టెంట్ నిషిత జియోల్, అర్కిటెక్ కాలేశ్వర్, మండల స్థాయి అధికారులతో కలిసి స్థల పరిశీలన నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక అభివృద్ధికి పెద్దపీట వేస్తూ ఏపీటీడీసీ ద్వారా కారవాన్ టూరిజం అందుబాటులోకి తీసుకొచ్చేందుకు చర్యలు ప్రారంభించింది. జిల్లాలో కారవాన్ పార్కులు ఏర్పాటు చేసేందుకు అరకులోయ మండలం మాడగడ, ముంచంగిపుట్టు మండలం సుజనకోట, చింతపల్లి మండలంలో లంబసింగి ప్రాంతాలను ఎంపిక చేశారు. లంబసింగి ప్రాంతంలో కారవాన్ పార్కు ఏర్పాటు చేసేందుకు తాజంగిలోని సర్వే నంబరు 146లో ఎకరం స్థలాన్ని రెవెన్యూ అధికారులు కేటాయించారు. ఈ స్థలాన్ని ఏపీటీడీసీ అధికారులు పరిశీలించి సంతృప్తి వ్యక్తంచేశారు. ఈసందర్భంగా సీనియర్ ప్రాజెక్టు కన్సల్టెంట్ నిషిత జియోల్ మాట్లాడుతూ కారవాన్ ద్వారా వచ్చే పర్యాటకులకు మంచి అతిథ్యం ఇచ్చేవిధంగా పార్కును తీర్చిదిద్దుతామన్నారు. ఈ పార్కు నిర్వహణ బాధ్యతలను స్థానికులకు అప్పగిస్తామన్నారు. కారవాన్ పార్కింగ్ చేసుకుని పర్యాటకులు ఎంజాయ్ చేసే విధంగా ఏర్పాటు చేస్తామన్నారు. ఈ పార్కు వద్ద స్థానిక గిరిజనుల పండించిన వ్యవసాయ ఉత్పత్తులను విక్రయించుకునేందుకు అనువుగా స్టాల్స్ ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే స్వయం సహాయక సంఘాల సభ్యులతో అతిథిలకు ఆహారం, అల్పాహారం అందిస్తామన్నారు. కారవాన్‌లో వచ్చే పర్యాటకులు లంబసింగి ప్రకృతి అందాలను తిలకించి పార్కు వద్ద బస చేసేందుకు అనువుగా ఏర్పాట్లు చేస్తామన్నారు. ఈఏడాది పర్యాటక సీజన్ నాటికి కారవాన్ పార్కు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో క్యూరేటర్ శంకరరావు, ఎంపీడీవో సీహెచ్ సీతామహాలక్ష్మి, తహసీల్దార్ జి.ఆనందరావు, వీఆర్వోలు వెంగడ మానావతి, సధానందరావు, స్థానిక గిరిజనులు పాల్గొన్నారు.

# గోమంగి గురుకులంలో గందరగోళం



పెదబయలు,సెప్టెంబర్ 21 (సందేశం టైమ్స్): మండలంలోని గోమంగి మినీ బాలికల గురుకుల పాఠశాల ఎస్‌వో మందలించిందని 16 మంది విద్యార్థినులు ఉదయం బయటకు వెళ్లిపోయారు. దీంతో అప్రమత్తమైన పాఠశాల ఉపాధ్యాయులు వారికి వెతికి సాయంత్రానికి తిరిగి గురుకులానికి చేర్చారు. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి.మండలంలోని గోమంగి మినీ బాలికల గురుకుల పాఠశాలలో సాయంత్రం విద్యార్థినులకు ఆటల పోటీలు నిర్వహించారు. అనంతరం విద్యార్థినులంతా ఒకచోట గుమిగూడి ఉన్నారు. రాత్రి భోజనానికి అందరూ రావాలంటూ ఎస్‌వో టి. వసంతకుమారి విద్యార్థినులను పిలిచారు. ఈ సందర్భంగా విద్యార్థినులను ఆమె మందలించారు. దీంతో ఉదయం వేకువజామున 16 మంది బాలికలు గురుకుల కళాశాల నుంచి వెళ్లిపోయారు. వారు ఎక్కడి వెళ్లారన్నది ఎవరికీ తెలియదు. ఈ విషయం ఎస్‌వో దృష్టికి వెళ్లడంతో ఆవె ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. అనంతరం గురుకుల పాఠశాలల ఉపాధ్యాయులు వారి తల్లిదండ్రులకు ఫోన్ల ద్వారా సమాచారం అందించారు. అంతేకాకుండా ఉపాధ్యాయులు చుట్టుపక్కల గల గ్రామాలకు వెళ్లారు. ఈ 16 మంది బాలికలు లింగేరిపుట్టు గ్రామంలో ఉన్నారని తేలడంతో ఉపాధ్యాయులు వెళ్లి వారికి నచ్చజెప్పి గురుకులానికి తీసుకువచ్చారు. ఎస్‌వో తమను కొట్టడం వల్లే వెళ్లిపోయామని బాలికలు చెబుతున్నారు. ఈ విషయాన్ని ఎస్‌వో వసంతకుమారి వద్ద ప్రస్తావించగా.. తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. తాను కేవలం ముగ్గురిని మాత్రమే మందలించానని, ఎవరిని కొట్టలేదని పేర్కొన్నారు. ఈ సంఘటనపై ఎంఈవో కృష్ణమూర్తి గురుకుల పాఠశాల ఉపాధ్యాయులకు మెమోలు జారీ చేశారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరుపుతామని ఎంఈవో తెలిపారు.

# లాటరీ తగిలిందని రూ.38 లక్షలు కొట్టేశారు

**–సైబర్ నేరగాళ్ల వలలో చిక్కిన నూజెళ్ల వాసి**

**– ఏడాది వ్యవధిలో విడతల వారీగా నగదు బదిలీ**

**– పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విషయం వెలుగులోకి..**

గుడివాడ రూరల్‌సెప్టెంబర్ 21 (సందేశం టైమ్స్): సైబర్ నేరగాళ్ల వలలో చిక్కి ఓ వ్యక్తి రూ.38 లక్షలు పోగొట్టుకున్న ఘటన మండలంలో వెలుగు చూసింది. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... గుడివాడ మండలం నూజెళ్ల గ్రామానికి చెందిన దాసరి హరి గంగాధర్‌కు 2024, జూన్ 13వ తేదీన దుబాయ్ ఫౌండేషన్/దుబాయ్ ఇస్లామిక్ బ్యాంకు పేరుతో ఫోన్ సందేశం వచ్చింది. ఆ సందేశంలో గవర్నమెంట్ ఆఫ్ దుబాయ్ లాటరీలో రూ.1.86 కోట్లు గెలుచుకున్నట్లు ఉంది. లాటరీలో గెలిచిన మొత్తం రావాలంటే కొంతమేర ఖర్చు అవుతుందని, తమ బ్యాంకు ఖాతా, ఫోన్‌పేలకు నగదును పంపాలంటూ సందేశాలు పంపించారు. కోట్లాది రూపాయల లాటరీ తగిలిందనే ఆనందంతో గంగాధర్ వచ్చిన సందేశాలపై ఎటువంటి ఆరా తీయకుండా, వారు చెప్పిన విధంగా రూ.5 వేల నుంచి రూ.3 లక్షల వరకు విడతల వారీగా వారి ఖాతాలకు ఏడాదిగా రూ.38 లక్షలు చెల్లించాడు. నెల రోజుల క్రితం మళ్లీ రూ.1.85 లక్షలు చెల్లించాలని సైబర్ నేరగాళు కోరడంతో, అనుమానం వచ్చి తాను మోసపోయినట్లు గ్రహించి గుడివాడ రూరల్ పోలీసులను బాధితుడు ఆశ్రయించాడు. సెక్షన్ 420, ఐ.టి యాక్టు కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎన్.చంటిబాబు తెలిపారు.

# లారీలతో నష్టం వచ్చి..

# అప్పులపాలై.. వ్యక్తి ఆత్మహత్య




ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 21 (సందేశం టైమ్స్): ఇచ్ఛా పురం మున్సిపాల్టీ 17వ వార్డు సంతపేటకు చెందిన కర్రి నాగరాజు(46) ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్నాడు. పట్టణ ఎస్ఐ ముకుంద రావు తెలిపిన వివరాల మేరకు.. నాగరాజుకి 21 ఏళ్ల కిందట బెల్లుపడ కొండివీధికి చెందిన కృష్ణవేణితో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు మగ పిల్లలు. మూడు లారీలతో ట్రాన్స్‌పోర్ట్ వ్యాపారం చేసుకునే వాడు. నాలుగేళ్ల కిందట రెండు లారీలు ప్ర మాదానికి గురై పాడయ్యాయి. ఉన్న ఒక్క లారీకి డ్రైవర్‌ను పెట్టు కుని నడిపేవాడు. ఇదే క్రమంలో జనసేన పార్టీలో కార్యకర్తగా తిరిగే వాడు. ఉన్న లారీతో కూడా సరైన వ్యాపారం లేకపోవడంతో విక్రయించాడు. అ యితే ఆర్థికం గా బాగా చితికిపోయి అప్పుల పాలయ్యాడు. ఈ మూడు లారీల కారణంగా సుమారు రూ.30 లక్షల వరకు అప్పులపాలైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. భర్త ఆర్థిక ఇబ్బందులను చూసిన భార్య కృష్ణవేణి తాను సభ్యురాలిగా ఉన్న డ్వాక్రా గ్రూపు నుంచి రూ.6 లక్షలు లోన్ తీసుకుంది. అయితే ఆ లోన్ సక్రమంగా తీర్చలేకపోవడంతో మనస్తాపం చెందిన నాగరాజు ఇంటిలోని మేడపై గదిలో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతదేహాన్ని పోస్టు మార్టం కోసం ప్రభుత్వాసుపత్రికి తరలించినట్టు ఎస్ఐ తెలిపారు. నాగరాజు భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# ఆ వివాహిత చనిపోయింది..



పలాస,సెప్టెంబర్ 21 (సందేశం టైమ్స్): విభేదాల కారణంగా భర్త తనకు దూర మవుతాన్నడనే మనస్తాపంతో పురుగుల మందుతాగి పోలీసుస్టేషన్ వద్ద కుప్పకూలిపోయిన వివాహిత రా పాక రూపవతి చికిత్స పొందుతూ అదే రోజు రాత్రి మృతి చెందినట్టు కాశీబుగ్గ సీఐ పి.సూర్యనారాయణ తెలిపారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని ఆమె కుటుంబ సభ్యులకు అప్ప గించించినట్టు తెలిపారు. గొల్లమాకనపల్లి గ్రామానికి చెందిన రూపవతికి మం దస మండలం లింబుగాం గ్రామానికి చెందిన ప్రైవేటు ఉపాధ్యాయుడు భాను తేజతో రెండున్నరేళ్ల కిందట వివాహం జరిగింది. తన భర్తతో పాటు అత్తమా మలు వేధిస్తున్నారని, దాడి కూడా చేశారని రూపవతి ఫిర్యాదు చేసింది. అనంత రం మార్కెట్‌కు వెళ్లి పురుగుల మందు కొనుగోలు చేసి ఆమె అక్కడే తాగేసింది. అనంతరం పోలీస్టేషన్‌కు వచ్చి బయటే కుప్పకూలిపోయింది. దీంతో ఆమె పరిస్థి తి ఆందోళనకరంగా ఉండడంతో శ్రీకాకుళంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలిం చారు. అక్కడ చికిత్స పొందుతూ ఆమె మృతి చెందింది.

# శ్రీశైలం వెళ్తున్న బస్సు బోల్తా..

# బస్సులో 50 మంది ప్రయాణికులు..



గుంటూరు సెప్టెంబర్ 21 (సందేశం టైమ్స్): ఫిరంగిపురం మండలం పొనుగుపాడు వద్ద భారీ ప్రమాదం తప్పింది. రాజస్థాన్‌కు చెందిన ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు రోడ్డు ప్రమాదానికి గురైంది. బస్సు శ్రీశైలానికి వెళ్తుండగా అదుపు తప్పి రోడ్డుపక్కన బోల్తా పడిపోయింది. ఈ ప్రమాదంలో పది మంది ప్రయాణికులకు స్వల్ప గాయాలు అయినట్లు స్థానికులు తెలిపారు. స్థానికుల సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు బస్సులో ఇరుక్కున్న ప్రయాణికులను బయటకు తీశారు.పోలీసులు తెలిపిన కథనం ప్రకారం.. రాజస్థాన్‌కు చెందిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఫిరంగిపురం మండలం పొనుగుపాడు వద్ద అదుపుతప్పి రోడ్డు దిగువకు దూసుకెళ్లి బోల్తా పడింది. ఈ ప్రమాద సమయంలో బస్సులో సుమారు 50 మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలిపారు. సమాచారం అందిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని ప్రయాణికులను రక్షించినట్లు పేర్కొన్నారు. అనంతరం గాయపడిన వారిని చికిత్స కోసం నరసరావుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు వివరించారు. ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో అధికారులు, స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

# మార్కెట్‌కు వెళ్లే దారి లేదు

## కర్నూలు నగరం బయటే ఉల్లి వాహనాలు
## కొనసాగుతున్న ఉల్లి రైతుల అవస్థలు



కర్నూలు జిలసెప్టెంబర్ 21 (సందేశం టైమ్స్): కోసిగి గ్రామానికి చెందిన ఈ రైతు పేరు హనుమప్ప. ఎకరాకు లక్షకు పైగా పెట్టుబడితో 12 ఎకరాల్లో ఉల్లి సాగుచేశారు. ఇప్పుడు క్వింటా రూ.50-100 కూడా పలకట్లేదు. మార్క్‌ఫెడ్ కేంద్రానికి తీసుకెళ్తే ప్రభుత్వ మద్దతు ధర రూ.1,200 చొప్పునైనా వస్తుంది. అయితే, ఉల్లి కోత కూలీ, రవాణా, హమాలీ కలిపి ఎకరాకు రూ.25-30 వేలు ఖర్చు ఎలా భరించాలో తెలీడంలేదు. ఆ బాధలు ఎందుకని.. గత్యంతరం లేక ఇలా పొలంలోనే పంటను వదిలేశామని ఆ రైతు ఏకరువు పెట్టాడు.కర్నూలు జిల్లాలో ఉల్లి రైతుల కన్నీళ్లు ఆగడంలేదు. గిట్టుబాటు ధర లేక నిండా మునిగిన రైతుకు ఇప్పుడు కూలి, రవాణా ఖర్చులు కూడా పెనుభారంగా మారాయి. ఉల్లి పంట కోసి మార్కెట్‌కు తరలిద్దామంటే.. గిట్టుబాటు కావడం లేదంటూ కొందరు పొలంలోనే వదిలేస్తున్నారు. మరికొందరు.. ప్రభుత్వం మద్దతు ధర క్వింటా రూ.1,200 అయినా చేతికొస్తుందనే ఆశతో పంటను కర్నూలు మార్కెట్‌కు తీసుకెళ్తుంటే అక్కడ నిల్వ చేసేందుకు చోటు లేదు. ఏపీ మార్క్‌ఫెడ్ కొన్న ఉల్లి నిల్వలు పేరుకుపోవడంతో ఉల్లిలోడ్‌తో వచ్చిన వాహనాలను మార్కెట్‌లోకి అనుమతించడం లేదు. పోలీసులు ఉల్లి లోడ్ వాహనాలను నగరంలోకి అనుమతించలేదు. కర్నూలు-బళ్లారి వయా కోడుమూరు రహదారిలో ఆపేశారు. ముందుగా వెళ్తే ఉల్లి దించుకోవడానికి ప్లాట్‌ఫాం దొరుకుతుందనే ఆశతో ఉదయం 11 గంటలకే రైతులు వచ్చారు. అయితే మార్కెట్‌లో స్థలం లేదంటూ బయటే ఆపేశారు. ఏ క్షణంలో అనుమతిస్తారో? అంటూ రైతులు, వాహన డ్రైవర్లు రోడ్డుపైనే గంటల తరబడి నిరీక్షిస్తున్నారు. దగ్గరలో హొటళ్ల కూడా లేక భోజనాలు చేయలేని పరిస్థితి. ఈ విషయాన్ని మార్కెట్ యార్డు స్పెషల్ గ్రేడ్ సెక్రెటరీ జయలక్ష్మి దృష్టికి 'ఆంధ్రజ్యోతి' తీసుకెళ్లగా ఏపీ మార్క్‌ఫెడ్ కొనుగోలు చేసిన 1,800 మెట్రిక్ టన్నుల ఉల్లితో మార్కెట్ నిండిపోయిందన్నారు. రాత్రి 10 గంటల తరువాత ఉల్లి వాహనాలను మార్కెట్‌లోకి అనుమతిస్తామని చెప్పారు.రెండెకరాల్లో ఉల్లి సాగు చేస్తే 276 బస్తాలు దిగుబడి వచ్చింది. ప్రభుత్వం రూ.1,200లకు కొనుగోలు చేస్తుండడంతో కొంతైనా ఖర్చులకు వస్తుందని తీసుకొస్తే, మార్కెట్‌లో దించేందుకు స్థలం లేదని పెద్దపాడు రోడ్డుపైనే ఆపేశారు.

# రైతులకు తప్పని 'యూరియా' తిప్పలు..!



బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 21 (సందేశం టైమ్స్): ఓ వైపు పాలకులు, మరో వైపు అధికారులు రాష్ట్రంలో ఎక్కడా యూరి యా కొరత లేదని, రైతులకు సరిపడా అందజేస్తున్నామని ప్రకనటలు చేస్తున్నా వాస్తవ పరిస్థితి అందకు భిన్నంగా ఉంది. ఎక్కడ చూసినా రైతులు యూరియా కోసం నానా అవస్థలు పడుతున్నారు. ఇందుకు బ్రహ్మసముద్రంలో కనిపించిన దృశ్యమే సాక్ష్యం. వివరాలు.. రైతులు యూరియా కోసం ఉదయమే బ్రహ్మసముద్రం గ్రామ సచివాలయం వద్ద పెద్ద ఎత్తున బారులు తీరి నిలబడ్డారు. యూరియా కోసం గంటల తరబడి వేచి ఉండడం కనిపించింది. రైతుకు ఒకటి లేదా 2 బస్తాల చొప్పున యూరియా పంపిణీ చేస్తున్నట్లు తెలుస్తోంది. మండల వ్యాప్తంగా ఐదు రైతు సేవా కేంద్రాల్లో మాత్రమే యూరియా అందుబాటులో ఉన్నట్లు సమాచారం. మొదటి విడతలో భైరవాణి తిప్ప ఆర్ఎస్‌కెలో 280 బస్తాల యూరియా పంపిణీ చేశారు. తక్కిన బ్రహ్మసముద్రం, భైరసముద్రం, బొమ్మగాన పల్లి, చెలిమేపల్లిలో పంపిణీ చేయాల్సి ఉంది. శుక్రవారం బ్రహ్మసముద్రం, చెలిమేపల్లిలో పంపిణీ చేశారు. శనివారం భైరసముద్రం, బొమ్మగానిపల్లి కేంద్రాలో రైతులకు యూరియాను పంపిణీ చేయనున్నారు. యూరియా కోసం నానా అవస్థ లు పడాల్సి వసుందని రైతులు వాపోతున్నారు. ఉదయం ఇంటి నుంచి వచ్చి రైతు సేవా కేంద్రం గంటల తరబడి వేచి వుంటే సాయంత్రానికైనా యూరియా అందు తుందో లేని పరిస్థితి నెలకొందని రైతులు పేర్కొంటున్నారు. ఇదిలా ఉండగా ఏ ఎరువు దుకాణం వద్ద చూసినా స్టాక్ లేదు అని చెబుతున్నారు. దీంతో రైతులను ఎరువుల కొరత తీవ్రంగా వేధిస్తుంది. ఇకనైనా ప్రజాప్రతినిధులు, అధికారులు రైతుల అవసరం మేరకు యూరియా, ఎరువులు, తెగుళ్ల నివారణ మందులు అందుబాటులో ఉంచాలని రైతులు కోరుతున్నారు.

# రాయచోటిలో తీవ్ర విషాదం..
## ముగ్గురు వరద నీటిలో కొట్టుకుపోయి..




అన్నమయ్యసెప్టెంబర్ 21 (సందేశం టైమ్స్): : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ క్రమంలో రాత్రి అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా అత్యధిక వర్షపాతం నమోదు అయ్యింది. ఎడతెరిపిలేకుండా కురుసిన భారీ వర్షానికి జనజీవనం స్తంభించిపోయింది. రోడ్లన్నీ జలమయంగా మారాయి. లోతట్టు ప్రాంతాలన్ని చెరువులను తలిపించాయి. పలు ప్రాంతాల్లో వాగులు, వంకలు పొంగి పొర్లాయి. దీంతో పలు గ్రామాల మధ్యల రాకపోకలు కూడా నిలిచిపోయాయి. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. ఈ నేపథ్యంలో.. రాయచోటి పట్టణంలో కురిసిన భారీ వర్షం స్థానిక ప్రజల్లో తీవ్ర విషాదం నింపింది. రాత్రి కురుసిన భారీ వర్షానికి ఎస్ఎన్ కాలనీ అంగన్‌వాడీ వెనుక ఉన్న డ్రైనేజీ కాలువ వరద నీటితో ఉధృతంగా ప్రవహించింది. ఈ వరద నీటిలో ఓ తల్లి, బిడ్డ చిక్కుక పోయారు. అది చూసిన ఓ 25 సంవత్సరాల యువకుడు వారిని కాపాడపోయి.. తానూ వరదలో చిక్కుకున్నాడు. దీంతో ముగ్గురు భారీ వరద ధాటికి నీటిలో కొట్టుకుపోయారు.కొద్దిసేపటి తరువాత పట్టణంలోని గవర్నర్ ఫంక్షన్ హాల్ వద్ద ముగ్గురు శవాలై తేలారు. సమచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను నీటి నుంచి బయటకు తీశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనతో రాయచోటిలో ఒక్కసారిగా విషాదఛాయలు అలుముకున్నాయి.

# విద్యార్థుల్లో సామర్థ్యాలను పెంచాలి



చాగలమర్రి,సెప్టెంబర్ 21 (సందేశం టైమ్స్): ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదివే విద్యార్థుల సామర్థ్యాలను పెంచాలని నంద్యాల డిప్యూటీ డీఈవో శంకరప్రసాద్ అన్నారు. చాగలమర్రి సేయింట్ ఆన్స ఉన్నత పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. పదో తరగతి విద్యార్థి అలిఅక్బర్‌ను ఓ టీచర్ కర్రతో కొట్టిన విషయంపై విచారణ చేశారు. ఉపాధ్యాయులు, పది విద్యార్థులు తల్లిదండ్రులతో విచారణ నిర్వహించారు. డిప్యూటీ డీఈవో మాట్లాడూతు విద్యా ర్థులను కర్రలతో కొట్టకూడదని అన్నారు. విచారణ నివేదికలను ఆర్ జేడీకీ పంపి స్తామన్నారు. ఆయన వెంట హెచఎం స్మిత, ఎంఈవోలు అనూరాధ, న్యామతుల్ల ఉన్నారు.

# చలో మెడికల్ కాలేజీ.. తుస్



సెప్టెంబర్ 21 (సందేశం టైమ్స్): మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ వైసీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'చలో మెడికల్ కాలేజీ' నిరసనలకు స్పందన కరువైంది. పార్టీ అధినేత జగన్ స్వయంగా ఆదేశించినా ఆశించిన స్థాయిలో శ్రేణులు తరలి రాకపోవడంతో పార్టీ నాయకులు తీవ్ర నిరాశకు గురయ్యారు. జగన్ సహా పార్టీ ముఖ్యనేతలు ఎవరూ కనిపించకపోవడంతో పలుచోట్ల మొక్కుబడిగా నిరసనలు చేపట్టి అయ్యిందనిపించారు. వైసీపీ అధినేత జగన్ సొంతూరు పులివెందులలో నిర్మాణంలో ఉన్న మెడికల్ కళాశాల భవనాల వద్ద చేపట్టిన నిరసన నామమాత్రంగా ముగిసింది. ఆ పార్టీ ఎమ్మెల్సీలు రామచంద్రారెడ్డి, రామసుబ్బారెడ్డి, గోవిందరెడ్డి, రమేశ్ యాదవ్ నిరసనలో పాల్గొనలేదు. పార్టీ జిల్లా అధ్యక్షుడు కూడా నిరసనకు రాలేదు. ఇక..కృష్ణాజిల్లా మచిలీపట్నం, పల్నాడు జిల్లాలోని నరసరావుపేట, చిలకలూరిపేట, బాపట్ల, ఏలూరు జిల్లా కేంద్రం, రాజమహేంద్రవరం, అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని అమలాపురం రూరల్ మండలం, పార్వతీపురం జిల్లా కేంద్రాస్పత్రి, అన్నమయ్య జిల్లా ఆరోగ్యవరం, శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ, నంద్యాల జిల్లాలోని నంద్యాల పట్టణం, నందికొట్కూరు, ఆళ్లగడ్డ,శ్రీశైలం, బనగానపల్లెబీ కర్నూలు జిల్లా ఆదోని, అన్నమయ్య జిల్లా మదనపల్లెలో వైసీపీ ఆందోళనలకు పెద్దగా స్పందన లభించలేదు. ఇదిలా ఉండగా, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను ప్రశ్నించకూడదా అంటూ ప్రభుత్వాన్ని ఉద్దేశించి శుక్రవారం రాత్రి జగన్ ట్వీట్ చేశారు. దీంతో రోజంతా కనిపించని జగన్.. పొద్దుపోయాక తాపీగా ఎక్స్ పోస్టుతో సరిపుచ్చడం ఏమిటంటూ వైసీపీ శ్రేణుల్లోనే అసహనం వ్యక్తమైంది.

# వృద్ధునిపై పోక్సో కేసు



ప్రత్తిపాడు :సెప్టెంబర్ 21 (సందేశం టైమ్స్): విద్యార్థినుల పట్ల దారుణంగా వ్యవహరించాడని తల్లిదండ్రుల ఫిర్యాదుతో వృద్ధునిపై ప్రత్తిపాడు పోలీస్‌స్టేషన్‌లో పోక్సో కేసు నమోదైంది. దీనిపై పోలీసులు, స్థానికుల వివరాల ప్రకారం.. మండలంలోని రావిపాటివారిపాలెం ప్రాథమిక పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులుండగా అనారోగ్యం కారణంగా హెచ్ఎం కొద్దిరోజులుగా సెలవులో ఉన్నారు. దీంతో మరో ఉపాధ్యాయిని అన్ని తరగతుల విద్యార్థులనూ ఒకే గదిలో ఉంచి పాఠశాలను నిర్వహిస్తున్నారు. ఇదే పాఠశాలలో శానిటేషన్ వర్కర్‌గా వాసిమళ్ల నాగమ్మ 12 ఏళ్ల నుండి పని చేస్తున్నారు. అయితే విధులు మాత్రం ఆమె భర్త సామియేలు నిరవహిస్తుంటారు. ఈ క్రమంలో విద్యార్థులు మరో గదిలో ఉన్న నీటిని తాగేందుకు వెళ్లి వస్తున్న సందర్భంలో ముగ్గురు చిన్నారుల సామియేలు అసభ్యకరంగా ప్రవర్తించాడు. పిల్లలకు తల్లులు స్నానం చేయించేటప్పుడు నొప్పిగా ఉందని చెప్పడంతో ఆరా తీయగా అసలు విషయం బయటకు వచ్చింది. దీంతో వారు గురువారం పాఠశాలకు వెళ్లి ఉపాధ్యాయులను నిలదీశారు. అదేరోజు విధుల్లోకి వచ్చిన హెచ్ఎం వారితో మాట్లాడి నిందితుడు సామియేలును పిలిపించే ప్రయత్నం చేయగా అక్కడి నుండి సామియేలు పరారయ్యాడు. దీంతో తల్లిదండ్రులు గురువారం రాత్రి ప్రత్తిపాడు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్ఐ నరహరి కేసు నమోదు చేసి బాధిత పిల్లలను వైద్య పరీక్షలకు పంపారు. ఇదిలా ఉండగా ఈ విషయమై డిఇఒ ఆదేశాల మేరకు ఎంఇఒ విచారణ చేపట్టి నివేదించారు.

# డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఆచార్యులు




అనంతపురంసెప్టెంబర్ 21 (సందేశం టైమ్స్): మత్తు పదార్థాలు, మొబైల్ ఫోన్ వాడటం ప్రమాదకరమని ఎస్కెయూ విసి ఆచార్య బి.అనిత పేర్కొన్నారు. యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్, రైట్ వే ఫౌండేషన్ దత్తత గ్రామమైన మన్నీలలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఆధ్వర్యంలో బి.ఎడ్ కాలేజీ ప్రిన్సిపల్ డా. సోమశేఖర్ అధ్యక్షతన 'మత్తు పదార్థాల వినియోగం, మొబైల్ వాడటం వల్ల తలెత్తే మానసిక సమస్యలు'పై అవగా హన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎస్కెయూ విసి ఆచార్య బి.అనిత, రెక్టార్ ఆచార్య జి.వెంకటనాయుడు, రిజిస్ట్రార్ డాక్టర్ ఇ.రమేష్ బాబు, ఎన్ఎస్ఎస్ కోర్డినేటర్ డాక్టర్ మురళీధర్, మై భారత్ స్టేట్ కోఆర్డినేటర్ బి.భరత్ హాజరయ్యారు. ముందుగా గ్రామంలో సర్పంచి ఎ.త్రిలోక్ నాయు డు, హెచ్ఎం ఏలియాజార్ సహకారంతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాఠశాల ఆవరణలో అవగాహన సమావేశం నిర్వహించారు. అతిథులు మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం, అతిగా మొబైల్ ఫోన్ వాడటం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. కెహెచ్ మైండ్ కేర్ హాస్పిటల్స్ ఫౌండర్, సైక్రియాటిస్ట్ డాక్టర్ బాలాజీ వ్యసనాలు, వాటి వల్ల జీవితం ఎలా నాశనం అవుతుందో వివరించారు. కార్యక్రమంలో కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది, యూనివర్సిటీ బి.ఎడ్ విద్యార్థులు, పాఠశాల విద్యార్థులు, వారి తల్లితండ్రులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో దారుణం..
# భార్య గొంతు కోసి భర్త పరార్..

హైదరాబాద్:సెప్టెంబర్ 21 (సందేశం టైమ్స్): మానవత్వం మరిచి మనిషి మృగంలా మారి దారుణాలకు పాల్పడుతున్న ఘటనలు తరుచూ వెలుగుచూస్తూనే ఉన్నాయి. ఆలోచన ధోరణిని మరిచి క్షణికావేశంలో తీసుకుంటున్న నిర్ణయాలకు బలి అవుతున్నారు. కొందరు అయితే జాలి, దయ అనే వాటిని మరిచి, పాశవికంగా వ్యవహరిస్తున్నారు. క్షణికావేశంలో చేసిన తప్పులకు జైలుపాలు అవుతున్నారు. ఎందుకు చేస్తున్నామో.. దేనికోసం చేస్తున్నామో కూడా తెలియకుండా ఆవేశంలో ప్రాణాలను హరిస్తున్నారు. ఇలాంటి ఓ ఘటనే నగరంలో వెలుగు చూసింది. ఓ భర్త మృగంలా మారి భార్యను అతికిరాతకంగా హత్య చేశాడు. హైదరాబాద్, కుషాయిగూడ పరిధిలోని రాధిక థియేటర్ సమీపంలో భార్య గొంతును కత్తితో కోసి హత్య చేశాడు ఓ భర్త. భార్య బంధువుల ఇంట్లో ఉన్న సమయంలో హత్య చేసి.. భర్త పరారయ్యాడు. స్థానికులు సమాచారం మేరకు సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేశారు. మృతురాలిని మహారాష్ట్ర ముంబై చెందినదిగా




గుర్తించారు. నిందితుడు కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ కేసుకు సంబంధించి స్థానికులను వివరాలను అడిగి తెలుసుకుంటున్నారు. కేసును ఛేదించేందుకు ప్రత్యేక బృందాలతో నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

# గురుకులాల్లో ఒక్కో విద్యార్థికి
# నెలకు రూ.1500 సరిపోతాయా



హైదరాబాద్,సెప్టెంబర్ 21 (సందేశం టైమ్స్): రాష్ట్రంలో వివిధ శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గురుకుల పాఠశాలలు, హాస్టళ్లలో చదివే విద్యార్థులకు ఒక్కొక్కరికి నెలకు రూ.1500 సరిపోతాయా? అని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ప్రభుత్వ గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ ఘటనలపై దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యంపై మరోసారి చీఫ్ జస్టిస్ ఏకే సింగ్, జస్టిస్ మొహియుద్దీన్‌ల ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ తరఫు న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ వాదిస్తూ.. గురుకులాల్లో విద్యార్థులకు ఆహారం అందించే ముందు స్థానిక ప్రిన్సిపాల్ నేతృత్వంలోని కమిటీ సభ్యులు రుచి చూడాలని, ఫొటోలు తీసి యాప్‌లో అప్‌లోడ్ చేయాలని తెలిపారు. ఈ నిబంధనలు ఎక్కడా అమలు కావడం లేదన్నారు. ప్రభుత్వం తరఫున ఏఏజీ వాదిస్తూ.. గురుకులాలు, హాస్టళ్లలో ఉండే విద్యార్థుల సంక్షేమానికి సర్కారు కట్టుబడి ఉందన్నారు. ఒక్కో విద్యార్థికి రూ.1500 చొప్పున ఖర్చు చేయాలన్న నిర్ణయం 2022 నాటిదని, నిధులు పెంచే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోందని చెప్పారు. వాదనలు విన్న ధర్మాసనం.. మరోసారి ఫుడ్ పాయిజన్ ఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలంది. గురుకులాల విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలపై నివేదిక సమర్పించాలని పేర్కొంటూ విచారణను మూడు వారాలకు వాయిదా వేసింది.

# సీఎం ప్రజావాణి వద్ద
# మహిళ ఆత్మహత్యాయత్నం



బేగంపేటసెప్టెంబర్ 21(సందేశం టైమ్స్): తమ 3.18 ఎకరాల భూమిని కొందరు కబ్జా చేశారని, న్యాయం చేయమంటే తమపైనే కేసులు పెట్టారని సిద్దిపేట జిల్లా జగదేవ్‌పూర్ మండలం చిట్యాల గ్రామ వాసి మోక్షమేరి ఆరోపించారు. బేగంపేటలోని ప్రజా భవన్ వద్ద సీఎం ప్రజావాణి' కార్యక్రమానికి భర్త నాజర్, కొడుకులు ప్రసాద్ రాజ్, దిలీపలతో కలిసి వచ్చారు. మధ్యాహ్నం 12 గంటలకు ప్రజా భవన్‌కు చేరుకున్న మోక్షమేరి మీడియాతో మాట్లాడుతూ.. తాను వెంట తెచ్చుకున్న బాటిల్‌లో పెట్రోల్ తలపై పోసుకుని ఆత్మహత్యాయత్నం చేయడంతో అక్కడ ఉన్న పోలీసులు, మీడియా సిబ్బంది అడ్డుకున్నారు. పోలీసులు తర్వాత వారిని సీఎం ప్రజావాణి నోడల్ అధికారి దివ్య దేవరాజన్ వద్దకు తీసుకెళ్లి వారి సమస్యను వివరించారు. దీనిపై జిల్లా రెవెన్యూ అధికారులతో ఫోన్‌లో మాట్లాడిన దివ్య దేవరాజన్.. వెంటనే సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు. దీంతో సీఎం ప్రజావాణి కార్యక్రమంలో వినతి పత్రం సమర్పించిన ఆ కుటుంబం అక్కడి నుంచి వెళ్లిపోయింది

# కీమోథెరపీ సేవలను
# సద్వినియోగం చేసుకోవాలి



**కీమోథెరపీ సేవలను ప్రారంభిస్తున్న సూపరింటెండెంట్**
**జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రంగా అజ్మీర**

మహబూబ్‌నగర్ (వైద్యవిభాగం)సెప్టెంబర్ 21 (సందేశం టైమ్స్): జనరల్ ఆసుపత్రిలో కొత్తగా ఏర్పాటు చేసిన క్యాన్సర్ కేర్ సెంటర్‌లో కీమోథెరపీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూపరింటెండెంట్ డాక్టర్ రంగా అజ్మీర కోరారు. మహబూబ్‌నగర్ జనరల్ ఆసుపత్రి ఆవరణలోని క్యాన్సర్ కేర్ సెంటర్‌లో కీమోథెరపీ సేవలను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతీ జిల్లాకు ఒక క్యాన్సర్ కేర్ సెంటర్‌ను మంజూరు చేసిందని తెలిపారు. రాష్ట్రంలోనే మొట్టమొదట మహబూబ్‌నగర్ జిల్లాలోనే ప్రారంభించి, కీమోథెరపీ సేవలను అందించడం గర్వంగా ఉందన్నారు. మొదటి రోజు తలకొండపల్లి మండలం మెదక్‌పల్లి గ్రామానికి చెందిన రాములయ్య, కౌకుంట్ల మండలం పేరూరు గ్రామానికి చెందిన బాలస్వామిలకు కీమోథెరపి చేసినట్లు తెలిపారు. ప్రతీ రోజు 3 నుంచి 5 మందికి ప్యాలియేటివ్ సేవలను కూడా అందిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం ఆంకాలజిస్టును, హైదరాబాద్ ఎంఎన్‌జే ఆసుపత్రి నుంచి కూడా ఒక ప్రొఫెసర్‌ను కూడా నియమించిందన్నారు. క్యాన్సర్ కీమో?థెరపీ కోసం హైదరాబాద్‌కు వెళ్లాల్సిన పని లేకుండా జిల్లాలోనే అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో జనరల్ ఆసుపత్రి మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ అమరావతి, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ బాలశ్రీనివాస్, ఆంకాలజిస్టు డాక్టర్ రాహుల్, ఎంఎన్‌జే క్యాన్సర్ ఆసుపత్రి ప్రొఫెసర్ డాక్టర్ మహ్మద్ గౌస్ మొహినుద్దిన్, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ సునిల్‌కుమార్, ఏడీ డాక్టర్ ప్రేరణ, ఆర్ఎంవోలు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించే కుట్ర

కవాడిగూడ,సెప్టెంబర్ 21 (సందేశం టైమ్స్): రాజకీయ ప్రయోజనాల కోసం లంబాడీలపై కొంతమంది తప్పుడు ప్రచారం చేస్తూ చారిత్రక వాస్తవాలను వక్రీకరించి గిరిజన సమాజాన్ని విభజించడానికి ప్రయత్నిస్తున్నారని, అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఇందిరా పార్కు వద్ద తెలంగాణ లంబాడీల ఐక్యవేదిక ఆధ్వర్యంలో లంబాడీల ఆత్మగౌరవ సభను నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా రిటైర్డ్ అడిషనల్ డీజీపీ డీటీ నాయక్, మాజీ మంత్రులు సత్యవతి రాథోడ్, రెడ్యానాయక్, అమర్‌సింగ్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని కొందరు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. రాజ్యాంగబద్ధంగా పార్లమెంట్ చట్టం ద్వారా లంబాడీలను ఎస్టీ జాబితాలో చేర్చారని వారు గుర్తు చేశారు. హైదరాబాద్ సంస్థానంలో కూడా లంబాడీలు ఇతర గిరిజన తెగలైన గోండు, కోయ,



చెంచులతో పాటు గిరిజన జాబితాలో ఉన్నారని, ఇందుకు ఆధారాలు ఉన్నాయని చెప్పారు.

# దసరాకు 705 బస్సులు

,నల్లగొండ)సెప్టెంబర్ 21 (సందేశం టైమ్స్): దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని నల్లగొండ ఆర్టీసీ రీజియన్ పరిధిలోని ఏడు డిపోల నుంచి 705 స్పెషల్ బస్ స ర్వీసులను నడపాలని అధికారులు నిర్ణయించారు. ఈ మేరకు నల్లగొండ రీజియన్ రూపొందించిన నివేదికకు రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అధికారులు ఆమోదం తెలిపారు.దసరా సందర్భంగా ప్రత్యేక బస్ సర్వీసులను నడిపించేందుకు సంస్థ షెడ్యూల్‌ను రూపొందించింది. దసరా స్పెషల్ బస్సుల్లో కూడా మహిళలకు ఉచిత ప్రయాణం కొనసాగుతుంది. ఉమ్మడి జిల్లాలో మొత్తం ఏడు డిపోల పరి?ధిలో 680 బస్సులు పలు రూట్ల ల్లో నిత్యం 2.60లక్షల కిలోమీటర్లు ప్రయాణిస్తున్నాయి. అందుకు సంస్థకు ప్రతీ రోజు రూ.1.50కోట్ల ఆదాయం సమకూరుతోంది. ప్రతీడిపో నుంచి హైదరాబాద్‌తో పాటు దూ ర ప్రాంతాలన్నింటికీ దసరా సందర్భంగా బస్సులు నడపనున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు ప్రజలను చేరవేయడం కోసం హైదరాబాద్‌కు ఎక్కువగా సర్వీసులు నడపనున్నారు. అదేవిధంగా ఎలక్ట్రికల్ బస్సులకు సంబంధించి కొన్ని రూట్లలో ఎక్స్‌ప్రెస్ బస్సు లు ఉన్నాయి. వాటిలో కూడా మహిళలకు ఉచిత ప్రయాణం కొనసాగించనున్నారు. రీజియన్‌లో డిమాండ్‌ను బట్టి అదనపు బస్సులు పెంచనున్నారు. పండుగ సందర్భంగా ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా వారి గమ్య స్థానాలకు చేర్చడంతోపాటు ప్రధానంగా పల్లెలకు గ్రామాలకు స్పెషల్ బస్సులు నడపనున్నారు.ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఏడు డిపోలు ఉన్నాయి. ఈనెల 20 నుంచి అక్టోబరు 2వ తేదీ వరకు నడిపే బస్సుల వివరాలను ఆర్టీసీ అధికారులు ప్రకటించారు. ఆ తరువాత మరో మూడు రోజుల పాటు ప్రత్యేక బస్సులను కొనసాగించనున్నారు. ప్రయాణికుల సంఖ్య అ?ధికంగా ఉంటే అదనంగా మరో 30 నుంచి 50సర్వీసులను అప్పటికప్పుడే నడిపేలా ఏర్పాట్లు చేశారు. దేవరకొండ డిపో పరిధిలో 131 బస్సు సర్వీసులు, కోదాడ పరిధిలో 94 మిర్యాలగూడ డిపో పరిధిలో 115, నల్లగొండ డిపో పరిధిలో 89, నార్కట్‌పల్లి డిపో పరిధి లో 36, సూర్యాపేట పరిధిలో 144, యాదగిరిగుట్ట పరిధిలో 96 బస్ సర్వీసులను మొత్తంగా పండుగ రోజుల్లో దసరా స్పెషల్‌గా 705 బస్ సర్వీసులను ఆయా రూట్లల్లో తిప్పనున్నారు.

# నాలుగవ రోజుకు సోదాలు..
# కీలక డాక్యుమెంట్లు స్వాధీనం




హైదరాబాద్ సెప్టెంబర్ 21 (సందేశం టైమ్స్): క్యాప్స్ గోల్డ్ కేసులో ఐటీ సోదాలు కొనసాగుతున్నాయి. నాలుగవ రోజు ఐటీ అధికారులు చేపట్టిన తనిఖీల్లో పలు కీలక డ్యాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ బెంగళూరు, ముంబయిలలో ఐటీ అధికారుల సోదాలు కొనసాగుతున్నాయి. క్యాప్స్ గోల్డ్ కంపెనీ ఈ ఏడాదిలో 20 వేల కోట్లకు పైగా బిజినెస్ చేసింది. క్యాప్స్ గోల్డ్ యజమానులు, బంధువుల ఇళ్లలోనూ సోదాలు జరుగుతున్నాయి. ఇప్పటి వరకు 50 లక్షలు, బంగారం బిస్కెట్లను స్వాధీనం చేసుకుంది ఐటీ. బ్యాంక్ లాకర్లను అధికారులు పరిశీలించారు. హ్యాకర్ల సాయంతో ల్యాప్‌టాప్‌లు, మొబైల్ ఫోన్లను ఓపెన్ చేయిస్తున్నారు ఐటీ అధికారులు. ట్యాక్స్ చెల్లింపులపై కంపెనీ డైరెక్టర్ చందా సుధీర్‌ను అడిగి తెలుసుకున్నారు. నేడు చందా డైరెక్టర్ చందా శ్రీనివాసును విచారించి మరికొన్ని వివరాలు అడిగి తెలుసుకోనున్నారు ఐటీ అధికారులు.కాగా.. గత మూడు రోజులుగా ప్రముఖ బంగారం షాపులు, యజమానుల ఇళ్లలో వరుసగా ఐటీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. పన్ను చెల్లింపుల్లో బంగారం యజమానులు అవకతవలకు పాల్పడినట్లు ఐటీ అధికారులు అనుమానిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే సోదాలు జరుగుతున్నాయి. ప్రధానంగా క్యాప్స్ గోల్డ్ కంపెనీకి చెందిన చైర్మన్, డైరెక్టర్ల ఇళ్లలో వరుసగా రైడ్స్ కొనసాగుతున్నాయి. క్యాప్స్ గోల్డ్ కంపెనీకి వాసవి రియల్ ఎస్టేట్ సంస్థతో అనుబంధం ఉన్నట్లు గుర్తించిన ఐటీ... ఆ సంస్థ యజమానుల ఇళ్లలోనూ సోదాలు నిర్వహించింది. క్యాప్స్ గోల్డ్ కంపెనీకి హెూల్‌సేల్‌గా ఉన్న సంస్థల్లోనే సోదాలు జరిపిన ఐటీ అధికారులు భారీగా పన్ను చెల్లింపుల్లో అవకతవకలకు పాల్పడినట్లు గుర్తించారు. అంతేకాకుండా బ్లాక్ మార్కెట్ నుంచి బంగారం కొనుగోలు చేసి సరఫరా చేస్తున్నట్లుగా కూడా అధికారుల సోదాల్లో బయటపడింది.




# క్రీడావార్తలు




## కుక్కివోన్ 18వ అధ్యక్షుడిగా యున్ ఉంగ్‌సుక్ – ప్రపంచ తైక్వాండో అభివృద్ధికి కొత్త దిశ

సెఉల్, సెప్టెంబర్ 21 (సందేశం టైమ్స్ స్పోర్ట్స్ – ఇంటర్నేషనల్):ప్రపంచ తైక్వాండో ప్రధాన కేంద్రంగా పేరుగాంచిన కుక్కివోన్ లో కొత్త అధ్యాయానికి నాంది పలికింది. సెప్టెంబర్ 19న జరిగిన ఎన్నికల్లో గ్రాండ్ మాస్టర్ యున్ ఉంగ్‌సుక్ గారు 18వ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలో 1,561 ఓట్లలో గణనీయమైన మెజారిటీతో విజయం సాధించారు.

**మూడు సంవత్సరాల పదవీకాలం**

యున్ ఉంగ్‌సుక్ గారి పదవీకాలం 2025 అక్టోబర్ 7న ప్రారంభమై 2028 అక్టోబర్ 6 వరకు కొనసాగనుంది. ఈ మూడు సంవత్సరాల్లో ఆయన కుక్కివోన్ ను మరింత గ్లోబల్ స్థాయిలో అభివృద్ధి చేయడం, తైక్వాండో శిక్షణా ప్రమాణాలను ఉన్నతస్థాయికి తీసుకెళ్లడం లక్ష్యంగా పెట్టుకున్నారు.

**కుక్కివోన్ ప్రాధాన్యం**

1972లో స్థాపించబడిన కుక్కివోన్, తైక్వాండో శిక్షణ, ప్రమోషన్, బ్లాక్ బెల్ట్ సర్టిఫికేషన్ మరియు అంతర్జాతీయ ప్రమాణాలను నిర్ణయించే ప్రపంచ కేంద్రం. ప్రస్తుతం 200కుపైగా దేశాలలో తైక్వాండో ప్రాక్టీస్ జరుగుతోంది. ఇలాంటి సందర్భంలో కొత్త అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టడం అత్యంత కీలకమని క్రీడా నిపుణులు విశ్లేషిస్తున్నారు.

**తైక్వాండో అభివృద్ధికి సంకల్పం**

అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత యున్ ఉంగ్‌సుక్ గారు మాట్లాడుతూ –

“తైక్వాండో అనేది కేవలం ఒక క్రీడ మాత్రమే కాదు, ఇది ఒక శిక్షణా తత్త్వం. దీని ద్వారా క్రమశిక్షణ, ధైర్యం, పరస్పర గౌరవం పెరుగుతాయి. ప్రపంచ వ్యాప్తంగా తైక్వాండోను మరింత విస్తరించడానికి, యువతకు అవకాశాలు కల్పించడానికి నేను కృషి చేస్తాను” అని పేర్కొన్నారు.

**ప్రపంచవ్యాప్తంగా స్పందన**

కుక్కివోన్ కొత్త అధ్యక్షుడిగా యున్ ఉంగ్‌సుక్ ఎన్నికైన వార్త ప్రపంచ తైక్వాండో కమ్యూనిటీ అంతటా ఆనందాన్ని కలిగించింది. కొరియా సహా అనేక దేశాల తైక్వాండో ఫెడరేషన్లు ఆయన ఎన్నికకు శుభాకాంక్షలు తెలిపాయి. తైక్వాండోను ఒలింపిక్స్‌లో మరింత బలంగా నిలబెట్టడం, అంతర్జాతీయ గుర్తింపును విస్తరించడం ఆయన ప్రధాన దిశగా భావిస్తున్నారు.




**భవిష్యత్ లక్ష్యాలు**

తైక్వాండో శిక్షణా ప్రమాణాలను అంతర్జాతీయ స్థాయిలో సమానంగా అమలు చేయడం

యువతకు స్పోర్ట్స్ ద్వారా అవకాశాలు కల్పించడం

అంతర్జాతీయ పోటీలు, సదస్సులు, శిక్షణ శిబిరాల ద్వారా తైక్వాండో విస్తరణ

కుక్కివోన్ గ్లోబల్ నెట్‌వర్క్ ను మరింత బలోపేతం చేయడం సంక్షిప్తం

కుక్కివోన్ కొత్త అధ్యక్షుడిగా యున్ ఉంగ్‌సుక్ ఎన్నిక తైక్వాండో భవిష్యత్ అభివృద్ధికి ఒక పెద్ద ముందడుగు అని భావిస్తున్నారు. ఆయన నాయకత్వంలో తైక్వాండో మరింత అంతర్జాతీయ స్థాయికి చేరుకుంటుందనే ఆశాభావం క్రీడా వర్గాల్లో వ్యక్తమవుతోంది.

## ఇక సూపర్ సమరం

దుబాయ్: ఆసియాకప్ టీ20 టోర్నీలో శనివారం సూపర్–4 పోరుకు తెర లేవనుంది. గ్రూప్ ‘ఎ’ నుంచి భారత్, పాకిస్థాన్.. గ్రూప్ ‘బి’ నుంచి శ్రీలంక, బంగ్లాదేశ్ జట్లు ఇందుకు అర్హత సాధించిన విషయం తెలిసిందే. సూపర్–4లో ప్రతీ జట్టు ఇతర మూడు జట్లతో ఆడాల్సి ఉంటుంది. ఈనెల 26 వరకు మొత్తం ఆరు మ్యాచ్‌లు జరుగనుండగా, టాప్–2లో నిలిచిన జట్లు 28న దుబాయ్‌లో జరిగే ఫైనల్లో తలపడతాయి. ముందుగా శ్రీలంక–బంగ్లాదేశ్ జట్ల మధ్య తొలి మ్యాచ్ జరుగనుంది. ఆడిన మూడు మ్యాచ్‌ల్లో నెగ్గి లంక ఊపు మీదుంది. ఓపెనర్లు నిస్సాంక, మెండిస్ ఫామ్‌లో ఉన్నారు. అయితే మిడిలార్డర్ పుంజుకోవాల్సి ఉంది. అటు బంగ్లాదేశ్ జట్టు లంకపై గ్రూప్ దశలో ఎదురైన ఓటమికి ఈసారి బదులు తీర్చుకోవాలనుకుంటోంది. లిట్టన్ దాస్, హ్రిదయ్ బ్యాటింగ్‌లో కీలకం కానుండగా.. స్పిన్నర్లు తన్‌జీమ్,



రిషాద్ రాణిస్తుండడం సానుకూలాంశం.

## సెమీస్‌లో సాత్విక్ జోడీ




షెన్‌జెన్ (చైనా): గతవారం హాంకాంగ్ ఓపెన్‌లో రన్నరప్‌గా నిలిచిన సాత్విక్ సాయిరాజ్/చిరాగ్ షెట్టి జోడీ వరుసగా రెండో టోర్నీలోనూ సత్తా చాటుతోంది. ఈ భారత జంట చైనా మాస్టర్స్‌లో సెమీఫైనల్‌కు దూసుకెళ్లింది. ఇక, సింగిల్స్ ఏస్ షట్లర్ పీవీ సింధు మరోసారి నిరాశపరుస్తూ క్వార్టర్‌ఫైనల్‌తోనే తన పోరాటాన్ని ముగించింది. సింధు 14–21, 13–21తో టాప్ సీడ్, ఒలింపిక్ చాంపియన్ అన్ సే యంగ్ (కొరియా) చేతిలో పరాజయం పాలైంది. ఇక 8వ సీడ్ సాత్విక్/చిరాగ్ ద్వయం 21–14, 21–14తో చైనా జంట రెన్ గ్జియాంగ్ యు/గ్జీ హావోనాన్‌ను ఓడించింది. శనివారం జరిగే సెమీఫైనల్లో రెండో సీడ్, మలేసియా జంట ఆరోన్ చియా/సో వూయి యిక్‌తో అమీతుమీ తేల్చుకోనుంది.

## ఆసియా స్కేటింగ్‌లో ఆర్ణవ్‌కు కాంస్యం




ఆసియా ఓపెన్ ట్రాక్ స్పీడ్ స్కేటింగ్ చాంపియన్‌షిపలో హైదరాబాద్ క్రీడాకారుడు పి.ఆర్ణవ్ రెడ్డి కాంస్యం నెగ్గాడు. డెహ్రాడూన్‌లోని హిమాద్రి ఐస్ రింక్‌లో జరిగిన ఈ పోటీల్లోని 333 మీటర్ల రేసులో ఆర్ణవ్ తృతీయ స్థానంలో నిలిచాడు. కోచ్‌లు ఖదీర్, సయ్యద్ ఎహ్‌సాన్ అహ్మద్ వద్ద ఆర్ణవ్ శిక్షణ తీసుకున్నాడు.

## బోల్ట్ సరసన లైల్స్




టోక్యో: అమెరికా స్టార్ నోవా లైల్స్ జమైకా దిగ్గజ స్ప్రింటర్ ఉసేన్ బోల్ట్ రికార్డును సమం చేశాడు. ప్రపంచ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్సులో లైల్స్ వరుసగా నాలుగోసారి 200 మీటర్ల స్ప్రింట్ టైటిల్ కొల్లగొట్టాడు. పారిస్ ఒలింపిక్స్ ఫైనల్లో తలపడిన ఎనిమిదిమంది రన్నర్లు బరిలో దిగడంతో శుక్రవారంనాటి ప్రపంచ అథ్లెటిక్స్ 200 మీ. ఫైనల్ హోరాహోరీగా సాగింది. కానీ అందర్నీ వెనక్కునెట్టిన నోవా 19.52 సె. టైమింగ్‌తో స్వర్ణం గెలిచాడు. దాంతో గతంలో ఈ ఫీట్ సాధించిన జమైకా గ్రేట్ బోల్ట్ సరసన లైల్స్ చేరాడు. అమెరికాకే చెందిన కెన్నీ బెడ్నరెక్ (19.58 సె.), రజతం, జమైకా రన్నర్ కెన్నీ లెవెల్ (19.64సె.) కాంస్యం చేజిక్కించుకున్నారు. ఒలింపిక్ చాంపియన్ లెట్సీ టెబెగో నాలుగో స్థానంలో నిలిచాడు.మెలిస్సా గోల్డెన్ డబుల్: గత పోటీల మహిళల 200 మీ. విజేత షెరికా జాక్సన్ (జమైకా) టైటిల్ నిలబెట్టుకోలేకపోయింది. 22.18 సె.లలో గమ్యం చేరిన షెరికా కాంస్యానికే పరిమితమైంది. మెలిస్సా జఫర్సన్ ఉడెన్ (21.66సె.) స్వర్ణం సొంతం చేసుకోగా, అమీ హంట్ (బ్రిటన్– 22.14సె.) రజతం నెగ్గింది. ఈసారి 100 మీ. స్ప్రింట్‌లోనూ టైటిల్ అందుకున్న జఫర్సన్ 200మీ. టైటిల్‌తో ‘గోల్డెన్’ డబుల్ సాధించింది.

## టాస్‌కు 4 నిమిషాల ముందు

దుబాయ్: పాకిస్థాన్‌తో గత ఆదివారం జరిగిన ఆసియా కప్ మ్యాచ్ సందర్భంగా ఆ జట్టుతో టీమిండియా క్రికెటర్లు కరచాలనం చేయకపోవడం పెద్ద దుమారం రేపింది. కెప్టెన్లు సూర్యకుమార్, ఆఘా కరచాలనం చేసుకోరనే సమాచారం టాస్‌కు నాలుగు నిమిషాల ముందు మాత్రమే పైక్రాఫ్ట్‌కు అందిందట! ఈ విషయాన్ని ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) వేదిక మేనేజర్ ఆండీకి చేరవేశాడట. టాస్ సందర్భంగా ఒకవేళ సల్మాన్ భారత సారథికి షేక్‌హ్యాండ్ ఇవ్వబోతే.. అందుకు సూర్యకుమార్ తిరస్కరిస్తే పాకిస్థాన్ కెప్టెన్‌కు అది ఇబ్బందిగా ఉంటుందని పైక్రాఫ్ట్ భావించాడు. దాంతో సూర్యకుమార్‌తో కరచాలనం ఉండబోదని ఆఘాకు ఆండీ చెప్పాడు. కానీ పీసీబీ వేరేగా అర్థం చేసుకొని పైక్రాఫ్ట్‌పై విమర్శలు చేసింది.



## టైటాన్స్ గెలిచింది

జైపూర్: ఈ సీజన్ ప్రొ కబడ్డీ లీగ్‌లో వరుస వైఫల్యాలతో నిరాశపరుస్తున్న తెలుగు టైటాన్స్‌కు ఊరట లభించింది. వరుసగా మూడు ఓటముల అనంతరం విజయాన్ని నమోదు చేసింది. శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో టైటాన్స్ 43–29తో తమిళ్ తలైవాసను చిత్తు చేసింది. ఓవరాల్‌గా




9 మ్యాచుల్లో టైటాన్స్‌కిది నాలుగో గెలుపు. మరో మ్యాచ్‌లో హరియాణా 34–30తో పుణెరి పల్టాన్‌కు షాకిచ్చింది.

# బిజినెస్



## హెచ్ 1బీ వీసాలపై ట్రంప్ బాదుడు.. ఉద్యోగులకు మైక్రోసాఫ్ట్ కీలక ఆదేశాలు..




అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీరు 'నేను పట్టిన కుందేలుకు మూడే కాళు' అన్నట్లుగా తయారైంది. భారత్ విషయంలో ఆయన తీసుకునే నిర్ణయాలు దారుణంగా ఉంటున్నాయి. ఇప్పటికే భారత్‌పై భారీ ఎత్తున సుంకాలను విధించారు. అంతటితో ట్రంప్ కోపం చల్లారలేదు. ఇప్పుడు భారతీయ ఉద్యోగులకు ఇబ్బంది కలిగించేలా హెచ్ 1 బీ వీసాల విషయంలో క్రూరమైన నిర్ణయం తీసుకున్నారు. వీసాల దరఖాస్తు రుసుమును భారీగా పెంచేశారు. హెచ్ 1బీ వీసా పొందాలనుకునే వారు ఏకంగా లక్ష డాలర్లు చెల్లించాలని స్పష్టం చేశారు.మన ఇండియన్ కరెన్సీలో అయితే, అక్షరాలా 88 లక్షల రూపాయలుపైనే చెల్లించాలి. ఈ మేరకు హెచ్ 1 బీ వీసాలకు సంబంధించిన ఉత్తర్వులపై శుక్రవారం ట్రంప్ సంతకం చేశారు. ట్రంప్ తీసుకున్న కొత్త నిర్ణయం ఆదివారం నుంచి( సెప్టెంబర్ 21) అమల్లోకి వస్తుంది. 12 నెలల పాటు అమల్లో ఉంటుంది. శుక్రవారం డొనాల్డ్ ట్రంప్ మీడియాతో మాట్లాడుతూ.. 'ఐటీ సంస్థలు హెచ్ 1బీ వీసా సిస్టమ్‌ను మ్యానిపులేట్ చేస్తున్నాయి. వీసా మోసాలకు పాల్పడుతున్నాయి. దాని కారణంగా కంప్యూటర్ సంబంధిత రంగాల్లో పని చేస్తున్న అమెరికన్ ఉద్యోగులకు నష్టం కలుగుతోంది' అని అన్నారు.హెచ్ 1బీ వీసాలకు సంబంధించిన కొత్త ఉత్తర్వులు రేపటి నుంచి అమల్లోకి రానున్న నేపథ్యంలో టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ కీలక నిర్ణయం తీసుకుంది. తమ ఉద్యోగులకు స్టార్ట్ ఇమీడియట్లీ ఆదేశాలు జారీ చేసినట్లు రాయిటర్స్ పేర్కొంది. 'హెచ్ 1బీ, హెచ్ 4 వీసాలు ఉన్న మా ఉద్యోగులు రేపటి లోగా అమెరికాలోకి వచ్చేయాలి. హెచ్ 1బీ, హెచ్ 4 వీసాలు కలిగి.. ప్రస్తుతం బయటి దేశాల్లో ఉన్న ఉద్యోగులు గడువు తేదీలోగా అమెరికా చేరుకోవాలి' అని ఓ మెయిల్ ద్వారా స్పష్టం చేసినట్లు సమాచారం. కాగా, హెచ్ 1బీ వీసాలు ఉన్నవారు అమెరికాలోనే ఉండాలని అక్కడి న్యాయ నిపుణులు సలహా ఇస్తున్నారు. వీసాలకు సంబంధించి మరింత సమాచారం అందుబాటులోకి వచ్చే వరకు అంతర్జాతీయ ప్రయాణాలు చేయకపోవటం మంచిదని అంటున్నారు.

## మళ్లీ పెరిగిన బంగారం ధర.. ఈ రోజు బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే..




బంగారం ధర రోజూ పెరుగుతూ సరికొత్త రికార్డులను నమోదు చేస్తోంది. భౌగోళిక రాజకీయ అనిశ్చితుల నేపథ్యంలో పెట్టుబడిదారులు సురక్షిత ఆస్తుల వైపు మొగ్గు చూపుతుండడంతో బంగారానికి డిమాండ్ పెరుగుతోంది డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి క్షీణిస్తుండడం కూడా బంగారం పెరుగుదలకు కారణంగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో ఈ రోజు (సెప్టెంబర్ 20న) 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర 1, 11, 340కి చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. రూ. 1, 02, 060కి చేరింది ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి రేటు 10 గ్రాములకు రూ. 1, 11, 490కి చేరుకోగా, 22 క్యారెట్ల గోల్డ్ ధర 10 గ్రాములకు రూ. 1, 02, 210కి చేరుకుంది. ఇక హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1, 11, 340కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 1, 02, 060కి చేరింది వెండి ధరలు నిన్నటితో పోల్చుకుంటే కేజీకి వంద రూపాయల మేర పెరిగాయి. ఈ క్రమంలో దేశంలోని ప్రధాన నగరాల్లో ఉన్న బంగారం, వెండి రేట్లను ఇప్పుడు తెలుసుకుందాం

## ప్రమోటర్ల చేతికే గాయత్రి ప్రాజెక్ట్స్

### రూ.2,400 కోట్ల ఓటీఎసకు ఎన్‌సీఎల్‌టీ ఆమోదం
### 70% బకాయిల మాఫీ
### బ్యాంకులపై రూ.5,700 కోట్ల భారం




గాయత్రి ప్రాజెక్ట్స్‌పై దాఖలైన దివాలా పరిష్కార పిటిషన్ కొలిక్కి వచ్చింది. వన్ టైమ్ సెటిల్‌మెంట్ (ఓటీఎస్) కింద రూ.2,400 కోట్లు చెల్లించి కంపెనీని తిరిగి సొంతం చేసుకునేందుకు సంస్థ ప్రమోటర్లయిన మాజీ ఎంపీ టీ సుబ్బరామి రెడ్డి కుటుంబ సభ్యులు చేసిన ప్రతిపాదనకు జాతీయ కంపెనీ లా ట్రైబ్యునల్ (ఎన్‌సీఎల్‌టీ), హైదరాబాద్ బెంచ్ ఆమోదం తెలిపింది. ఇందులో భాగం గా రూ.750 కోట్లను 90 రోజుల్లో చెల్లించాల్సి ఉంటుంది. కెనరా బ్యాంక్ నేతృత్వంలోని రుణదాతల కమిటీ (సీఓసీ)లోని 97 శాతం మంది ఇందుకు ఆమోదం తెలపడంతో ఎన్‌సీఎల్‌టీ ఇందుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. దీంతో గాయత్రి ప్రాజెక్ట్స్ నుంచి తమకు రావాల్సిన రూ.8,100 కోట్ల రుణ బకాయిల్లో రూ.5,700 కోట్లకు (70 శాతం) ఆశలు వదులుకున్నట్టయింది. గాయత్రికి రుణాలిచ్చిన బ్యాంకుల్లో కెనరా బ్యాంక్‌తో పాటు బ్యాంక్ ఆఫ్ బరోడా (బీఓబీ), పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ), ఐడీబీఐ బ్యాంక్ ఉన్నాయి. కాగా గాయత్రి ప్రాజెక్ట్స్ ఇప్పటికే రుణదాతల వద్ద రూ.115 కోట్లు డిపాజిట్ చేసినట్లు తెలిసింది.ఇదీ కథ: సుబ్బరామి రెడ్డి, ఆయన కుటుంబసభ్యులు గాయత్రి ప్రాజెక్ట్స్‌ను ప్రమోట్ చేశారు. ఈపీసీ రంగంలో అనేక ప్రాజెక్టులు చేపట్టిన ఈ కంపెనీ కెనరా బ్యాంక్ నేతృత్వంలోని బ్యాంకులకు రూ.8,100 కోట్ల రుణ బకాయిలు చెల్లించడంలో విఫలమైంది. దీంతో 2022 నవంబరులో బ్యాంకులు కంపెనీపై దివాలా పిటిషన్ ఫైల్ చేశాయి. అయితే ఏ కంపెనీ కూడా గాయత్రి ప్రాజెక్ట్స్‌ను కొనుగోలు చేసేందుకు ముందుకు రాలేదు. దీంతో 2024 జనవరిలో రుణదాతలు కంపెనీ లిక్విడేషన్‌కు అనుమతి కోరుతూ ఎన్‌సీఎల్‌టీని ఆశ్రయించారు. తాజాగా సుబ్బరామి రెడ్డి కుటుంబమే ఓటీఎస్ కింద రూ.2,400 కోట్లు చెల్లించేందుకు ముందుకు వచ్చింది. దీంతో బ్యాంకులు ఈ రుణ ఖాతాను క్లోజ్ చేయాలని నిర్ణయించాయి.

## ఏటా రూ 120 కోట్ల పెట్టుబడులు




దుబాయ్‌కి చెందిన ల్యాండ్‌మార్క్ గ్రూప్ సంస్థ.. లైఫ్‌స్టైల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఏటా రూ.120 కోట్ల పెట్టుబడులతో కార్యకలాపాలను విస్తరిస్తున్నట్లు ప్రకటించింది. శుక్రవారం నాడిక్కడ సంస్థ సీఈఓ, ఈడీ దేవ్ అయ్యర్.. టాలీవుడ్ నటి పూజా హెగ్డేతో కలిసి దసరా కలెక్షన్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా అయ్యర్ మాట్లాడుతూ.. ప్రస్తుతం దేశవ్యాప్తంగా లైఫ్‌స్టైల్ 124 స్టోర్లను నిర్వహిస్తోందని, విస్తరణలో భాగంగా ప్రతి సంవత్సరం కొత్తగా 12–14 షోరూమ్స్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఇందుకోసం ఏటా రూ.120 కోట్ల వరకు పెట్టుబడులు పెడుతున్నట్లు ఆయన వివరించారు. కాగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో సంస్థ 14 స్టోర్స్‌ను నిర్వహిస్తోందన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కొత్తగా 4 షోరూమ్స్‌ను ప్రారంభించనున్నట్లు అయ్యర్ తెలిపారు. గడచిన ఆర్థిక సంవత్సరంలో లైఫ్‌స్టైల్ టర్నోవర్ రూ.5,000 కోట్లుగా ఉందని, ఈ ఆర్థిక సంవత్సరంలో రెండంకెల వృద్ధిని అంచనా వేస్తున్నట్లు ఆయన చెప్పారు. లైఫ్‌స్టైల్ మొత్తం ఆదాయంలో ఏపీ, తెలంగాణ రాష్ట్రాల వాటా 11 శాతంగా ఉందన్నారు. వస్త్రాలపై జీఎసటీ తగ్గింపు రిటైల్ పరిశ్రమలో జోష్ నింపనుందని, దీంతో ఈ పండగ సీజన్‌లో అమ్మకాలు గణనీయంగా పెరిగే అవకాశం ఉందని ఆశిస్తున్నట్లు తెలిపారు.

## వారసులకు సులభంగా సెక్యూరిటీల బదిలీ



న్యూఢిల్లీ: నామినీల నుంచి వారసులకు షేర్లు, రుణ పత్రాలు, మ్యూచువల్ ఫండ్స్ వంటి సెక్యూరిటీల బదిలీ ని మార్కెట్ నియంత్రణ మండలి సెబీ సులభతరం చేసింది. ప్రస్తుత నిబంధనల ప్రకారం నామినీలు వీటిని చట్టబద్ధ వారసులకు బదిలీ చేస్తే కొన్ని సమయాల్లో వాటిని 'బదిలీ'గా పరిగణించి, మూలధన లాభాల పన్ను (సీజీటీ) విధిస్తున్నారు. అయితే 1961 నాటి ఆదాయ పన్ను (ఐటీ) చట్టంలోని సెక్షన్ 47 (ఐఐఐ) ప్రకారం ఇలాంటి లావాదేవీలపై చెల్లించే పన్నుపై నామినీలు రిఫండ్ క్లెయిమ్ చేసుకోవచ్చు. దీనికి వచ్చే ఏడాది జనవరి 1 నుంచి తెరపడనుంది. ఇందుకోసం టీఎల్‌హెచ్ (ట్రాన్స్‌మిషన్ టు లీగల్ హెయిర్స్) పేరుతో కొత్త కోడ్ అమలు చేస్తారు. దీనివల్ల నామినీలపైనా ఎటువంటి పన్నుల భారం పడదని సెబీ పేర్కొంది.ప్రత్యామ్నాయ పెట్టుబడి పథకాల (ఏఐఎఫ్) నికర ఆస్తుల విలువ (ఎన్‌ఏవీ)ల ప్రకటనల్లో పారదర్శకత కోసం సెబీ కీలక నిర్ణయం తీసుకుంది. దీనికి సంబంధించి శుక్రవారం ఒక సర్క్యులర్ జారీ చేసింది. ఈ సంస్థలు ఇక ప్రతి 15 రోజులకు ఒకసారి తమ డిపాజిటరీ వ్యవస్థల్లో ఆయా పథకాల ఎన్‌ఏవీలను అప్‌డేట్ చేయాలని ఆదేశించింది. ఒకవేళ ఈ సంస్థలే ఈ పథకాల పెట్టుబడుల విలువను లెక్కిస్తే ఏ తేదీన లెక్కించారనే విషయాన్ని తమ రికార్డుల్లో నమోదు చేయాలని సెబీ కోరింది. ఈ సర్క్యులర్‌ను 45 రోజుల్లో ఏఐఎఫలు అమలు చేయాలని సెబీ కోరింది.

## ఐ ఫోన్ 17 కోసం బారులు

న్యూఢిల్లీ: యాపిల్ కంపెనీ శుక్రవారం భారత మార్కెట్లో విడుదల చేసిన ఐఫోన్ 17 కోసం కస్టమర్లు దేశంలోని మూడు ప్రధాన స్టోర్ల ముందు బారులు తీరారు. కొత్త డివైసను కళ్లారా చూసి, చేజిక్కించుకోవాలన్న ఆతృతతో గురువారం అర్ధరాత్రి నుంచే కస్టమర్లు ముంబై, ఢిల్లీ, బెంగళూరు నగరాల్లోని యాపిల్ స్టోర్ల ముందు క్యూ కట్టారు. ప్రధానంగా యువత అత్యుత్సాహంతో సుమారు 21 గంటలకు పైగా ఐఫోన్ 17 పొందడం కోసం అలాగే క్యూలైన్లలోనే పడిగాపులు పడుతూ కనిపించారు. ఢిల్లీలోని సాకేత్ సిటీ వాక్ మాల్, బెంగళూరులోని హెబ్బాల్‌లో ఆసియా మాల్, ముంబైలోని బాంద్రా కుర్లా కాంప్లెక్స్‌లోని జియో వరల్డ్ డ్రైవ్ మాల్ ముందు ఏర్పడిన పొడవైన క్యూలు ఆ బ్రాండ్‌కు గల జనాదరణకు దర్పణం పట్టాయి. స్టోర్లన్నీ ముందుగానే ప్రకటించినట్టుగా ఉదయం 8 గంటలకు తెరిచారు. తాము ముందస్తుగా బుక్ చేసుకుని, చేతుల్లోకి తీసుకున్న ఐఫోన్ 17ను చూపుతూ కస్టమర్లు వెలుపలికి వస్తున్న దృశ్యాలు కనిపించాయి. అమ్మకాలు ప్రారంభమైన తొలిరోజు రికార్డు స్థాయిలో కస్టమర్ల రాక కనిపించిందని రిటైలర్లు ప్రకటించారు. కాగా ముంబైలో ఉదయం ఆరు గంటల ప్రాంతంలో లైన్లో ఉన్న కొందరు కస్టమర్ల మధ్య చిన్న పాటి గొడవ జరిగింది. అప్రమత్తమైన సెక్యూరిటీ సిబ్బంది రంగంలోకి దిగడంతో గొడవ సద్దుమణిగింది.

TGTEL/25/A0348 TITLE: Sandhesham Times 3-82,Ananthagiri, Singavaram, SURYAPET, Telangana,508 206 Gmail : sandeshamtimes@gmail.com Website:https://sandeshamtimes.com Publisher Press (Name & Address) SUNDAY PRINTING PRESS 3-4297,SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADHESH-522 006